## దశాబ్ది ఉత్సవాల రెండో రోజు యాదాద్రి జిల్లాలో రైతు దినోత్సవం



- జూలూరులో పాల్గొన్న రాష్ట్ర చీఫ్ సెక్రటరి శాంతకుమారి
- మోటకొండూరు గ్రామంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి

16లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 4 , జూన్ 2023 16 పేజీలు


# మోగిన ఎన్నికల నగారా






- రాజకీయ పార్టీల గుండెల్లో పరిగెత్తుతున్న రైళ్లు
- 2024 జనవరి 16 అనంతరం తెలంగాణలో ఏర్పాటు కానున్న కొత్త ప్రభుత్వం

భువనగిరి ప్రభాతవార్త: తెలంగాణలో ఎన్నికల నగర మోగింది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ప్రారంభమయ్యాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం ప్రకటించిన నేపథ్యంలో రాజకీయ నాయకుల్లో అలజడి మొదలైంది. అందరూ ఎన్నికల షెడ్యూల్ మరో రెండు నెలల్లో వస్తుందని భావించారు. కానీ ఇంత తొందరగా ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించడం పట్ల నాయకులు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. 2024 జనవరి 16వ తేదీన ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల అనంతరం వారం రోజుల్లో కొత్త సంవత్సరంలో కొత్త ప్రభుత్వం తెలంగాణలో కొలువుతీరనున్నది. ముచ్చటగా మూడోసారి కూడా గతంలో కన్నా ఎక్కువ సీట్లతో అధికారంలోకి వస్తామని

2లో...



## వ్యవసాయ రంగంలో అద్భుత విజయాలు

- జిల్లాలో రూ. 4.50 లక్షల కోట్లతో వ్యవసాయ అభివృద్ధి
- విద్యుత్ విజయాలు దేశంలోనే సంచలనాలు
- తెలంగాణ దేశానికి అన్నపూర్ణ
- రైతు దినోత్సవంలో మంత్రి జగదీష్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట : టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో అద్భుత విజయాలు సాధించిందని తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా నిలిచిందని విద్యుత్ విజయాలు దేశంలో సంచలనాలను వ్యవసాయం పండుగగా రైతులు జరుపుకుంటున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సూర్యాపేట మండలం యెండ్లపల్లి గ్రామంలో శనివారం జరిగిన రైతు దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ వీధుల గుండా ఎడ్ల బండ్లపై ర్యాలీ నిర్వహించగా మంత్రి పాల్గొని ఎడ్ల బండిపై రైతు వేదిక వద్దకు చేరుకుని జరిగిన సమావేశంలో మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో రూ. 4.50 లక్షల కోట్లతో వ్యవసాయ అభివృద్ధి

2లో...

## ప్రజావాణి రద్దు

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



16లో...

## జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

- బడి ఈడు పిల్లల గుర్తింపు
- విద్యార్థుల సంఖ్య పెంపుకు చర్యలు
- బడిబాటలో పాల్గొన్న అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. ముఖ్యంగా ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో మన ఊరు - మన బడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి కొనసాగిస్తుంది. ఇప్పటికే కొన్ని పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించారు. మరికొన్ని పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయి. ప్రభుత్వ విద్యను పటిష్టపరిచేందుకు తీసుకున్న చర్యల్లో భాగంగా ప్రభుత్వం బడిబాటను ప్రవేశపెట్టింది. శనివారం జిల్లాలోని 23 మండలాల్లో గ్రామ గ్రామాన బడిబాట నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ చేపట్టారు. ఈ నెల 9 వరకు ఈ డ్రైవ్ కొనసాగనుంది. బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాల్లో చేర్పించేందుకు చర్యలు

2లో...



# తెలంగాణలో మోగిన ఎన్నికల నగారా

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావులు ఒకపక్క ప్రకటిస్తుండగా, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఆదరిస్తున్నారు. తాము అధికారంలోకి రావడం ఖాయమని, ఆపార్టీ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీజెపి అధికారం రావడం తధ్యం కాంగ్రెస్ మాకు అసలు పోటీ కాదు అధికారంలోకి రాగానే కేసీఆర్ కుటుంబం పాల్పడ్డ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపుతామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దంకాబజాయించి చెబుతున్నారు. ఈ మూడు పార్టీల రాజకీయ భవిష్యత్తు ఏడు నెలల 20 రోజుల్లో తెలనున్నది.

### మూడేళ్లకు పైబడిన అధికారులు బదిలీ చేయాలి

ఉద్యోగులు మూడేళ్లకు మించి ఒకే చోట పని చేయకూడదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అలాంటి అధికారులు ఉద్యోగులను గుర్తించి బదిలీ చేయాలని పేర్కొన్నది. ఎన్నికల విధుల్లో ప్రత్యక్షంగా పాలుపంచుకునే




అధికారులు ఎవరు తమ సొంత జిల్లాల్లో పనిచేయకుండా చూడాలని ఆదేశించింది. వచ్చే షెడ్యూల్‌లో స్పష్టం చేసింది. పోలీస్ శాఖలోని ఎస్సైలను ఎట్టి పరిస్థితిల్లో సొంత జిల్లాల్లో నియమించకూడదని స్పష్టం చేసింది. పదోన్నత పొంది అదే ప్రాంతంలో పనిచేస్తున్న స్థాన చలనం కల్పించాలని పేర్కొన్నది. తమ బంధువుల ఎవరు ఆ నియోజకవర్గంలో లేదా జిల్లా పరిధిలో ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అధికారులు ధ్రువపత్రాలు సమర్పించాలని సూచించింది. ఇక తనపై ఎలాంటి క్రిమినల్ కేసులు న్యాయస్థానములో పెండింగ్‌లో లేవని ఆయా అధికారులు నామినేషన్ల దాఖలు గడువు రెండు రోజుల ముందు నిర్ధారిత నమూనాలు పత్రాలు ఇవ్వాలని స్పష్టం చేసింది.

### తెలంగాణలో ఓటర్ నమోదు కార్యక్రమం

ఎన్నికల సంఘం తెలంగాణలో కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభించింది. అందులో భాగంగా 2023 అక్టోబర్ 1వ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటర్ నమోదు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత కలిగిన వారు బూతులు లెవల్ అధికారుల వద్ద దరఖాస్తు పూర్తి చేయాలి. జూన్ 24 నుంచి జూలై 24వ తేదీ వరకు ఓటర్ కార్డులపై ఫోటోలు మార్పిడి పోలికి కేంద్రాల బౌండరీల నిర్ధారణ చేయనున్నారు. జూలై 25 నుంచి 31వ తేదీ వరకు నమూనా ఓటర్ జాబితా రూపొందిస్తారు. ఆగస్టు రెండవ తేదీన ఓటర్ ముసాయిదా జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. అందిన ఫిర్యాదులను సెప్టెంబర్ 22వ తేదీ వరకు ఎన్నికల అధికారులు పరిష్కరించారు. ఓటర్ల తుది జాబితా విడుదల కోసం సెప్టెంబర్ 29వ తేదీ వరకు ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకుంటారు. కమిషన్ అనుమతి లభించగానే అక్టోబర్ నాలుగో తేదీ ఓటర్ల తుది జాబితాను ఎన్నికల కమిషన్ విడుదల చేయనున్నది.

# జిల్లాలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

నిండిన పిల్లలను గుర్తించారు. బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాల్లో చేరాలని ప్రోత్స హించారు. చదువు ప్రాధాన్యతను తెలియజేశారు. చదువుకోకపోతే జరిగే నష్టాలను భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవాలో తెలియజేశారు. నేటి సమాజంలో చదువుతోనే గుర్తింపు లభిస్తుందని, సరస్వతి తల్లిని నిర్లక్ష్యం చేయకుండా చదువుకోవాలని తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్స హించాలని ఉపాధ్యాయులు ఈ సందర్భంగా సూచించారు. జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 986 ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలలు కూడా ఉన్నాయి. దీంతో సంఖ్య పెంపుకు ప్రత్యేక ప్రణాళికతో ఉపాధ్యాయులు ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వం బాలికా విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంది. బడి బాటలో బాలికా విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 2022-23 విద్యా సంవత్సరంలో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ వార్షిక ఫలితాలను పరిశీలిస్తే బాలికల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంది. ఫలితాల్లో బాలికలదే హవా కొనసాగింది. ఈ క్రమంలో ప్రభుత్వం బాలికల సంక్షేమం దృష్ట్యా గురుకుల పాఠశాలలు, బాలికల పాఠశాలలను కూడా ప్రారంభించి వారి విద్యాభివృద్ధికి పాటుపడుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో బాలికా విద్య ప్రాధాన్యతను తెలియజేసి బడి బయట ఉన్న బాలికలను పాఠశాలల్లో చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేరాలని కోరుతున్నారు. అంతే కాకుండా గత విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టినందున ఉపయోగించుకోవాలని సూచిస్తున్నారు. గత విద్యా సంవత్సరం 10వ తరగతి వార్షిక పరీక్షల్లో సాధించిన ఫలితాలను కరపత్రాల్లో ప్రమురించి ఇంటింటికి ప్రచారం చేపట్టారు. బ్యానర్స్, ప్లెక్సీలు చేతపట్టుకుని గ్రామ వీధుల గుండా ర్యాలీలు నిర్వహిస్తూ బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో చేరాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మేళ్లచెరువు మండలం కందిబండ గ్రామంలో నిర్వహించిన బడిబాటలో పాల్గొని పలు సూచనలిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు.



అదే విధంగా జిల్లాలోని అనంతగిరి, గరిడేపల్లి మండలం కల్మల్‌చెరువు, నేరేడుచర్ల మండల కేంద్రంలో, నాగారం, తుంగతుర్తి, పెన్‌పహాడ్, హుజూర్‌నగర్, జాజిరెడ్డిగూడెం, మునగాల తదితర మండలాల్లో బడి బాట ర్యాలీలు చేపట్టారు. మునగాలలో జరిగిన ర్యాలీలో కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరచాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ బడుల్లోనే విద్యార్థులు చేరాలని ఆమె కోరారు. ఆంగ్ల మాధ్యమాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ నెల 9 వరకు స్పెషల్ ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించి ఈ నెల 12న మన ఊరు - మన బడి, మన బస్తీ, 15న తొలిమెట్టు, 14న సామూహిక అక్షరాభ్యాసం, 15న బడి బయట ఉన్న విద్యార్థుల నమోదు, 16న ఇంగ్లీష్ మీడియంపై అవగాహన, 17న బాలికల విద్యా కెరియర్ గైడెన్స్ కార్యక్రమాలను నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ బడిబాటలో విద్యార్థుల సంఖ్యను పెంచుకుంటేనే ప్రభుత్వ పాఠశాలలు పటిష్టపడే అవకాశం ఉంటుంది. లేని పక్షంలో సదరు పాఠశాలలను మూసివేసి ఉపాధ్యాయులను మరో పాఠశాలలో సర్దుబాటు చేయాల్సిన పరిస్థితులు నెలకొననున్నాయి.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే భగత్



హాలియా, ప్రభాతవార్త. జూన్ 3: రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం రైతు దినోత్సవాన్ని కొత్తపల్లి రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధ్యక్షతన రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయానికి రైతు బంధు పథకాన్ని అందించి రైతు పండించిన ప్రతి గింజను దేశంలో ఎక్కడా లేనివిధంగా కొనుగోలు చేసిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అంతకు ముందు హాలియా ప్రధాన సెంటర్ నుంచి కొత్తపల్లి రైతు వేదిక వరకు ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ నిర్వహించి రైతులను ఉత్సాహపరిచారు. అనంతరం వ్యవసాయ సాగులో మెలుకువలను పాటించి అధిక దిగుబడులను సాధించిన ఉత్తమ రైతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా, జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవెలిల విజయేందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరువపల్లి ముత్యాలు, బూడిద స్వాతి, ఉర్లగొండ వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, దొరేపల్లి వెంకన్న, చావల సైదులు, అన్వర్ రావుల లింగయ్య, బందిలి పెదసైదులు, దుర్గారావు, కిసరి రాంరెడ్డి, అంజనేయులు, వంగా లక్ష్మన్, రంగారెడ్డి, ఎల్లయ్య, బాలు, జానకిరాములు, వ్యవసాయాధికారులు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చల్మారెడ్డిగూడెం గ్రామంలో: అనుముల మండలం చల్మారెడ్డిగూడెం గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో రైతు దినోత్స వ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి అనుముల మండల ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ రావుల చినబిక్షంయాదవ్, రావుల రాంబాబు, పీడీ రాజ్‌కుమార్, చేగొండి కృష్ణ, వెంకట్‌రెడ్డి, చింతకాయల పద్మావెంకటేశ్వర్లు, సంధ్యారాము, మనాది పురుషోత్తంయాదవ్, ఏవో సంతోష్, ఏఈవోలు, వ్యసాయాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కుపాస్‌పల్లి రైతువేదిక వద్ద: అనుముల మండలం పులిమామిడి క్లస్టర్ కుపాస్‌పల్లి రైతు వేదిక వద్ద శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జెడ్‌పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బొప్పని విజయ్, షేక్ గౌస్యాబీకరీం, ఎమ్‌పీవో వెంకటేశ్వర్లు, చంద్రయ్య, మాలే వెంకట్‌రెడ్డి, చెదురుబెల్లి రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు.





# వ్యవసాయ రంగంలో అద్భుత విజయాలు

మొదటి పేజీ తరువాయి

జరిగిందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. రైతు బాంధవుడు కెసిఆర్ అన్నారు. వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ. 10 వేలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం పండుగగా మారిందన్నారు. జిల్లాలో 3 లక్షల ఎకరాల సాగు నుండి 6.18 లక్షల ఎకరాలకు పెరిగిందన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు కేవలం 2,05,463 ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందిందన్నారు. 2014 తరువాత సీఎం కెసిఆర్ తీసుకున్న నిర్ణయాలతో 5,82,464 ఎకరాలకు గోదావరి జలాలు పారుతున్నాయన్నారు. ధాన్యం దిగుబడి కూడా మూడింతలు పెరిగిందన్నారు. తొమ్మిదేళ్లలో రాష్ట్రంలో జరిగిన ప్రగతిని ఆయన వివరించారు. జిల్లాలో రైతు బంధు పథకం కింద ఇప్పటి వరకు రూ.2723 కోట్ల 92 లక్షల పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. రైతు భీమా పథకాన్ని ప్రారంభించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. విద్యుత్ రంగంలో సాధించిన విజయాలు దేశంలో పెను దుమారం సృష్టిస్తున్నాయన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయ రంగంలో మరిన్ని విజయాలు సాధించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలోని 82 రైతు వేదికల వద్ద దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ట్రాక్టర్లు, ఎద్దుల బండ్లపై ర్యాలీలు నిర్వహించి వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ



జీడి భిక్షం, ఎంపిపి రవీందర్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ కవిత, జడ్పీ సీఈవో సురేష్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి రామారావు నాయక్, స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, తహసీల్దార్ వెంకన్న, డిఎస్పీ నాగభూషణం, ఎంపిడివో శ్రీనివాస్, మదర్ డెయిరీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలి

*జాజిరెడ్డిగూడెం 03 ప్రభాతవార్త*



బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల విద్యాధికారి బాలునాయక్ అన్నారు. శనివారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని తుంగగూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప పాఠశాలలో నమోదు చేయించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందన్నారు.

**జాజిరెడ్డిగూడెంలో :** జాజిరెడ్డిగూడెం గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సబిత, సుధాకర్, ఉపాధ్యాయులు సైదులు, వెంకటరెడ్డి, మంజుల, సంపత్, సోమయ్య, ఇందిర, ముత్యం, ఉమ, ప్రసన్న, రజిత, వెంకటేశ్వర్లు, మధు, సుగుణ, జి.ఇందిర, గుంటి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

*జాజిరెడ్డిగూడెం 03 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవం మండల పరిధిలోని తిమ్మాపురం, రామన్నగూడెం గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మన్నే రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమని అన్నారు. రైతు సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రైతన్నల శ్రేయస్సు కోసం ప్రభుత్వం రైతు భీమా, రైతు బంధు, 24 గంటల నిరంతర విద్యుత్, మిషన్ కాకతీయ లాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సభ్యులు గుండగాని సోమేష్‌గౌడ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి, వైస్ ఎంపిపి మారిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ పంది ఎర్ర నర్సయ్య, ఏఈఓ సత్యం, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామశాఖ అధ్యక్షులు, సింగిల్‌విండో డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

*నాగారం 03 ప్రభాతవార్త*




ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దుతుందని అన్నారు. ప్రతి పాఠశాలలో లైబ్రరీ మరియు డిజిటల్ వసతులు, అదనపు తరగతి గదులు సమకూర్చుతుందని తెలిపారు. ప్రతి పిల్లవాణ్ణి ప్రభుత్వ పాఠశాలలో చేర్చి అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలునాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లయ్య, పాఠశాల చైర్మెన్ చిప్పలపెల్లి మల్లేష్, ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీరేష్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో ప్రగతి సాధించాం

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు వ్యవసాయ రంగంలో అద్భుతమైన ప్రగతి సాధించామని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తొండ గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎస్సారెస్పీ రెండవ దశ 69, 70, 71 డిబిఎంల ద్వారా రైతుల చివరి భూములకు నీళ్లు అందించి తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గంలోని ప్రాంతాలను పచ్చదనంగా చేశామని చెప్పారు. తుంగతుర్తి నియోజకవర్గంలో సూర్యాపేట జిల్లాలోని ఆరు మండలాల్లో గతంలో రెండు లక్షల క్వింటాళ్ల పండేదని టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చిన తర్వాత 10 లక్షల క్వింటాల వరి ధాన్యం దిగుబడి వచ్చిందని చెప్పారు. 2014 ఇప్పటికి ఐదు రెట్లు వరి పంట పెరిగిందని వచ్చిన దిగుబడి కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ నష్టాన్ని బరాయిస్తుందన్నారు. రైతు పెట్టుబడి కోసం రైతు బంధు, రైతు భీమా, చనిపోతే 5 లక్షలు వచ్చే విధంగా కెసిఆర్ ప్రభుత్వం చేస్తుందన్నారు. 24 గంటల ఉచిత కరెంట్ దేశంలోనే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం ఉందని చెప్పారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చిన ఘనత తొలి తెలంగాణే అని ఆయన తెలిపారు. ఇప్పటికే రెండు జాతీయ రహదారులు పూర్తి కాగా వలిగొండ తొర్రూర్ వరకు 680 కోట్లతో జాతీయ రహదారి పనులు మంజూరు చేయించామని రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలు గుర్తించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమానికి మొదటగా తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నుండి తొండ రైతు వేదిక వరకు ట్రాక్టర్, బైకులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జడ్పి చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు రజాక్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి పిడి కిరణ్‌కుమార్, తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, మున్సిపల్ వైస్ చైర్మెన్ రఘునందర్‌రెడ్డి, తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ ఉమేష్‌చారి, ఏఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ మారయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, విబికెలు, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

*తిరుమలగిరి 03 ప్రభాతవార్త*



మే 19న తిరుమలగిరిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కాంగ్రెస్, బిజెపి, ఎమ్మార్పీఎస్ నా కొడుకులకు కూడా దళిత బంధు వచ్చిందని అనుచిత వ్యాఖ్యలకు వెంటనే ఎమ్మెల్యే క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు ఉపకులాలకు దక్కాల్సిన హక్కుల కోసం పోరాటం చేస్తున్నామే తప్ప ఏనాడు మాలలను కించపరిచే విధంగా మాట్లాడడం లేదని ఆయన గుర్తు చేశారు. అఖిలపక్ష నాయకుల మాదిగల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన గాదరి కిషోర్‌కుమార్ ఇప్పటి వరకు క్షమాపణ చెప్పలేదంటే మాదిగలను కావాలనే అన్నాడని భావిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ గాదరి కిషోర్‌కుమార్‌పై చర్యలు తీసుకోకుంటే 119 నియోజకవర్గాలలో మాదిగ సామాజిక వర్గానికి గాదరి కిషోర్‌కుమార్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై వివరిస్తామన్నారు. దానికి కెసిఆర్ కూడా బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. ఎమ్మెల్యే ఇప్పటికైన క్షమాపణ చెప్పకపోతే తుంగతుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాల్లో రోజుకు రెండు మండలాల చొప్పున సమావేశాలు ఏర్పాటు చేసి మాదిగలను చైతన్యపరుస్తామని ఆయన చెప్పారు. గతంలో పాల్వాయి నాగేష్, మల్లేపాక సాయిబాబా ఇప్పుడు వర్రెపాటి యుగేందర్ ఈ ముగ్గురు మాదిగ సామాజిక వర్గాలపైనే కిషోర్ దాడి చేయించి మా వేలుతో మా కంట్లోనే పొడిచారని కిషోర్‌పై చర్యలు తీసుకోవాలని ఈ తుంగతుర్తి నియోజకవర్గం నుండి కిషోర్‌కుమార్‌కు టికెట్ ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీ అధినేతపై ఒత్తిడి తెస్తామని చెప్పారు. అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్‌కు పిలుపునిస్తే వ్యాపారులు స్వచ్ఛందంగా మద్దతు పలికి సహకరించారని అఖిలపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేయడానికి వస్తే వందలాది మంది పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించి పోలీసుల దౌర్జన్యాన్ని ఎమ్మెల్యే చూయించుకున్నాడని చెప్పారు. నియోజకవర్గంలో 50 వేలకు పై చిలుకగా ఉన్న మాదిగ ఉప కులాలు మాదిగ సోదరులకే మద్దతు తెలపాలని కోరుతున్నామని అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో అన్ని పార్టీలు మాదిగ ఉప కులాలకు మాత్రమే టికెట్లు ఇవ్వాలని మా ఎమ్మార్పీఎస్ పక్షాన చెప్పుతు న్నామన్నారు. గాదరి కిషోర్ కుమార్‌కు పార్టీ దూరంగా పెట్టి రాబోయే ఎలక్షన్‌లో టికెట్ ఇవ్వకూడదని ఆయన కోరారు. 80 శాతంగా ఉన్న మాదిగలకు ఈ ప్రాంతమే కాక రాష్ట్రంలో కూడా 80 శాతం మాదిగ మాదిగ ఉప కులాలకే అవకాశం కల్పించాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ విగ్రహం వద్ద నా మాదిగ సోదరులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని లేని యెడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించి విస్తృతంగా అనేక కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య, వైఎస్సార్ టిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న, ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, సిపిఎం నాయకులు కడెం లింగయ్య, ఎంసిపిఐ నియోజకవర్గ ఇన్‌చార్జి నలుగూరి రమేష్, అఖిలపక్ష నాయకులు కందుకూరి శ్రీను, దీనదయాళ్, బంగారు స్వామి, పరమేష్, రాము, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*నాగారం 03 ప్రభాతవార్త*




రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి కూరం మణి వెంకన్న అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నాగారం, వర్ధమానుకోట, ఫణిగిరి క్లస్టర్లలోని రైతు వేదికల వద్ద రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి గుంతకండ్ల మణిమాల రామచంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పొదిల రమేష్, ప్రత్యేక అధికారులు డిఎల్‌పిఓ సాంబిరెడ్డి, పిఆర్‌డిఏ కొండయ్య, ఇరిగేషన్ డిఈ పిచ్చయ్య, తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, ఎంపిడిఓ శోభారాణి, ఏఓ గణేష్, ఏఈఓలు సాయిరాజ్, రమ్యతేజ, వసీమ, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు బంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్లు, పంచాయతీ కార్యదర్శులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా ట్రాక్టర్లు, ఎద్దులబండ్లతో రైతుల ర్యాలీలు

మేళ్ళచెరువు జూన్ 3 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్య క్రమాలలో భాగంగా మండలంలోని రామా పురం, కందిబండ, మేళ్ళచెరువు గ్రామాలలో వేలాదిమంది రైతులు అలంకరించిన ట్రాక్టర్లతో, అలంకరించిన ఎద్దులబండ్లతో, డప్పు, కోలాటములతో, వ వ్యవసాయగ్రామీణ పాటలతో ఉత్సా హ భరితంగా రైతుల ర్యాలీలు నిర్వ హించారు. మేళ్ళచెరువులో గల రైతువేదిక వద్దకు, కందిబండలో రైతువేదిక వద్దకు, రామాపురంలో రైతువేదిక వద్దకు రైతుల ర్యాలీ కార్యక్ర మాలు కన్నులపండువగా సాగాయి. మేళ్ళచెరువు, కందిబండ, రామాపురం రైతు వేదికలలో జరిగిన దశాబ్ది ఉత్సవ ముల సభలలో పలువురు అధికారులు మాట్లాడుతూ రైతుబంధు, రైతుబీమా,రైతువేదికలు, రైతుపంట కల్లాలు, ధాన్యం కొనుగోళ్లు, నాణ్యమైన విత్తనములు, గోదాంల నిర్మాణములు, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు, నూ తన వ్యవసాయ విధాన ములు గురించి, వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి సుదీర్ఘంగా వివరించారు. మేళ్ళచెరు వు





మండలంలో 9,815 మంది రైతులకు 38,393 ఎకరాల భూములు ఉన్నాయని, 23,876 ఎకరాలలో వరి, పత్తి, మిర్చి పంటలు పండిస్తు న్నారని, 9,542మంది రైతులు రైతుబంధు పథకంలో లబ్ది పొందుతున్నారని తెలి పారు. వేలాదిమంది రైతులకు సహపంక్తి భోజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అధికారులు డిఈవో అశోక్, కొల్లు దామోదర్‌రావు, మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, వీరయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, దు ర్గా భవాని, వీరనాగరాజు, అన్నపూర్ణ, వుండరీకాచారి, శ్రీనివాస్, ఇర్ల నారాయణరెడ్డి, షేక్ రషీద్, ప్రజాప్రతినిధు లు కొట్టె పద్మసైదేశ్వరరావు, పాలేటి రామారావు, శాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, గాయం గోపిరెడ్డి, షేక్ ఇమ్రాన్ సా హెబ్, ముడెం రామలింగారెడ్డి, వందిళ్లపల్లి శంకరరెడ్డి, లక్ష్మి శ్రీనివాసరావు, మైలా మల్లికార్జున్, సంద్రపంగు అబ్ర హం, రవినాయక్, కాకునూరు శంభిరెడ్డి, రవీంద్రరెడ్డి, గురవయ్య, సూరిశెట్టి బస వయ్య, కొప్పుల వెంకటరెడ్డి, ల క్ష్మారెడ్డి, వజ్రా వెంకటరెడ్డి, బోగాల బాల వెంకటరెడ్డితో పాటు అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతుసంఘాల సభ్యులు, భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో తెలంగాణ అగ్రగామి ..

నేరేడుచర్లటౌన్(రూరల్) జూన్ 3 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం వ్యవసాయరంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్ష ం, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డి నేటర్ కొణతం సత్య నారాయణ రెడ్డిలు మండలంలోని దిరి ్సంచర్ల, జానల్‌దిన్నెలో రైతువేదికలలో నిర్వహించిన రైతుదినోత్స వ వేడుకలలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 సంవత్సరం నుండి నేటి వరకు ప్రతి సంవత్సరం రెండు పంటలకు సాగు నీరందించిన ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వాని దేనన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల నిర్మాణం, చెరువుల అభివృద్ధి, సాగునీటి వసతులు పెంపొందించ





దంతో అధిక దిగుబడులు సాధించి తెలంగాణ రాష్ట్రం అన్నపూర్ణ రాష్ట్రంగా మారిందనా న్నరు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చే పంటలను, కొత్తరకం విత్తనాలను, కూరగాయల సాగును చేపట్టాలని సూచించారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ రైతులను సన్మానించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్య క్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వి.సరిత, మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, సహకార సంఘం చైర్మన్ శాఖమూరి శ్రీకాంత్, సర ్పంచ్‌లు మాగంటి మాధవి, తాటికొండ అమృతారెడ్డి, సహకార బ్యాంక్ రిజిస్ట్రార్ రాజశ్రీ, సహకార బ్యాంక్ మేనేజర్ రవికుమార్, వ వ్యవసాయ విస్తరణాధికారులు అన్వేష్, నాగరాజు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు సైదిరెడ్డి, బానోతు పాండు, దిర్సించర్ల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జొన్నలగడ్డ సైదులు, సభ్యులు నన్నెపంగ సైదులు, కర్నె కోటిరెడ్డి, సహకార సంఘం డైరెక్టర్లు నన్నెపంగు పిచ్చయ్య, బానోతు భద్రు, సహకార సంఘం కార్యదర్శి బి.శ్రీనివాస్, మార్కెట్ కమిటి సూపర్‌వైజర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మై హోంలో రక్తదాన శిబిరం

మేళ్ళచెరువు జూన్ 3 ప్రభాతవార్త



స్థానిక మై హోం ఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవ కార్య క్రమాలలో భాగంగా శనివారం రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి గురించి వివిధ ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల గురించి, గ్రామాల అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్య క్రమాలలో యూనిట్ ప్లాంట్ హెడ్ శ్రీనివాస రావు, జీఎం నాగేశ్వరరావు, ఏజీఎం శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీధర్ నాయక్, హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసరావు, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్‌తోపాటు ఉద్యోగులు, కార్మికులు, కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

# రేవూరులో అదనపు కట్నం వేధింపులు భరించలేక నాగరాణి ఉరివేసుకొని మృతి

మేళ్ళచెరువు జూన్ 3 ప్రభాతవార్త




మండలంలోని రేవూరు గ్రామంలో శుక్రవారం రాత్రి జువ్వెనబోయిన నాగరాణి (23) అదనపు కట్నం వేధింపులు భరించలేక ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందినట్లుగా శనివారం ఎస్ఐ సురేష్‌యాదవ్ తెలిపారు. జువ్వెనబోయినలక్ష్మణ్‌తో నాగరాణి వివాహం జరిగి ఆరు సంవత్సరాల కాలంనుంచి అనేకసార్లు భర్త లక్ష్మణ్ భార్య నాగరాణిని అదనపు కట్నం తెమ్మని వేధిస్తూ తిడుతూ కొడుతూ ఉండేవారు, అనేకసార్లు బంధుమిత్రులు, కులపెద్దలు, గ్రామపెద్దలు సర్ది చెపుతు ఉండేవారు. అదనపు కట్నం తెమ్మని భార్యను వేధించవద్దని అనేకసార్లు గ్రామపెద్దలు చెప్పారు. అయినప్పటికీ లక్ష్మణ్ వేధింపులు మానకుండా భార్యను అదనపు కట్నం కోసం నిత్యం వేధిస్తూ ఉండేవాడు. భర్త వేధింపులు భరించలేని నాగరాణి ఉరివేసుకొని మృతి చెందినట్లుగా నాగరాణి అన్నయ్య వెంకట శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# యతిరాజపురంతండాలో పేదలు ఉచిత ఇంటిస్థలాలకు దరఖాస్తులు ఇవ్వాలి

మేళ్ళచెరువు జూన్ 3 ప్రభాతవార్త

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో తహసిల్దార్ కొల్లు దామోదర్‌రావు మాట్లాడుతూ మండలంలోని యతిరాజపురంతండలో గల పేద కుటుంబాల వారు ఉచిత ఇంటి స్థలాల కోసం ఈనెల 6వతేదిలోపులో గ్రామపంచాయితీ కార్యాలయంలో దర ఖాస్తులు ఇవ్వాలని కోరారు. దరఖాస్తులకు రేషన్‌కార్డ్, ఆధార్‌కార్డ్ జిరాక్స్‌లు జతపరచాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావుతోపాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా వార్షికోత్సవముల ఉత్సవములు

మేళ్ళచెరువు జూన్ 3 ప్రభాతవార్త

స్థానిక ఏరువాక గణపతి శ్రీవిఘ్నేశ్వరస్వామివారి ఆలయంలో, రామమందిరంలో, శ్రీసంతానసోమేశ్వరస్వామివారిఆలయంలో, శ్రీవీరభద్ర స్వామివారి ఆలయంలో, శ్రీమదేలయ్యస్వామివారి ఆలయంలో శనివారం ప్రతిష్టల సంవత్సరకాలం ముగింపు సందర్భంగా తొలి వార్షికోత్సవములు, ఉత్సవ ములు శాస్త్రోక్తంగా కన్నులపండువగా అంగరంగ వైభవంగా జరి గాయి. పుష్పాభిషేకములు, పంచామృతాభిషేకములు, హోమములు, హనుమాచాలీసా పారాయణములు, విష్ణుసహస్రనామ పారాయణములు, లలితా సహస్రనామపారాయణములు, విశేష అర్చనలు, సప్తహారతులు, భజనలు, అన్నప్రసాద వితరణలు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఆలయ చైర్మన్ నక్క కొండారెడ్డి దంపతులు కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, బానుకిరణ్‌శర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చేరాలంటూ ఇంటింటికి ఉపాధ్యాయులు

దామరచర్ల జూన్ 3 ప్రభాతవార్త



మండలంలోని వీర్లపాలెంలో శనివారం బడిబాట కార్య క్రమానికి ఉపాధ్యాయులు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్చా లంటూ ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులునీలం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని, 1వ తరగతి నుండే ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతుందని, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్కూల్‌యూ నిఫాం ఉచితంగా అందజేయడం జరుగు తుందని, విద్యార్థుల సామర్థ్యానికి అనుగుణంగా గుణాత్మకమైన విద్యను అందించడం జరుగుతుందని, ఆటపాటలు నేర్పించడం, ఆరోగ్యపరీక్షలు పాఠశాలలోనే నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను వినియోగించుకొని ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలంటూ తల్లిదం డ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు శంకర్ నాయక్, నాసిమున్నిసాబేగం, శాంతకుమారి, కనకమహాలక్ష్మి, సునీత, నెహ్రూ, సరితతదితరులు పాల్గొన్నారు.

# సురక్ష దినోత్సవానికి భారీగా తరలిరండి : సాగర్ సిఐ బీసన్న

నాగార్జునసాగర్, జూన్ 3, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలు భాగంగా నేడు సాయంత్రం నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మండలంలో ఘనంగా రైతు దినోత్సవం

నడిగూడెం, జూన్ 3 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాలుగు క్లస్టర్లలో రైతు దినోత్సవ వేడుకలు జరిగాయి. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, కరివిరాల గ్రామాల్లో గ్రామ వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళలు, నాయకులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ట్రాక్టర్లు, ఎడ్లబండ్లపై గ్రామ వీధుల గుండా ర్యాలీ చేపట్టి రైతు వేదికల వద్దకు చేరుకుని సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ రైతుబాంధవుడు కెసిఆర్ అన్నారు. రైతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అమలు చేసిందన్నారు. భారతదేశానికి ధాన్యాన్ని అందించే రాష్ట్రంగా ముందు వరుసలో తెలంగాణ ఉందన్నారు. రాష్ట్ర మంత్రి హరీష్‌రావు జన్మదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్‌లు గడ్డం నాగలక్ష్మి మల్లేష్‌యాదవ్, పగడాల పద్మప్రభాకర్‌రెడ్డి, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, దేవబత్తిని వెంకటనర్సయ్య, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంపిడిఓ యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు, సొసైటీ చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, ఎస్ఐ ఏడుకొండలు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ కాసాని వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో బడికి పంపాలి

నడిగూడెం, జూన్ 3 ప్రభాతవార్త




మండలంలో శనివారం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. నడిగూడెం, రత్నవరం, సిరిపురం, తెల్లబెల్లి తదితర గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడికి పంపాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కోరారు. ఇంటింటికి వెళ్లి పిల్లలను కలిసి బడిలో చేరాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలంతా సమీప పాఠశాలల్లో చేరాలని సూచించారు. ఫ్లెక్సీలు, కరపత్రాలతో సమాచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభన్‌బాబు, వెంకటాచారి, ఉపాధ్యాయులు రజిని, చందూలాల్, రాజు, వీరబ్రహ్మం, మల్లేశ్వరరావు, శంకర్, వీరయ్య, వెంకమ్మ, నందిగామ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## కాటమయ్య గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం

కోదాడ రూరల్, జూన్ 3 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కాటమయ్య దేవాలయానికి మాజీ సర్పంచ్ బాషబోయిన భాస్కర్ లక్ష రూపాయలను శనివారం విరాళంగా అందించారు. గౌడ కులస్తుల ఆరాధ్య దైవం కాటమయ్య కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పెండెం శ్రీనివాసరావు, అనిల్, చందు, బెల్లంకొండ నాగయ్య, రాగుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు సుల్తాని ముత్తయ్య, బోర శ్రీనివాసరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రావుల వెంకటి, పెండెం వెంకట్రావ్, మెరుగ జయరాజు, బచ్చయ్య, సుల్తాని వెంకటేశ్వర్లు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.

## దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ

కోదాడ రూరల్, జూన్ 3 ప్రభాతవార్త



దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు, రైతు భీమా, ఉచిత కరెంట్ వంటి నిర్ణయాలతో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసిందని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరందించి బీడు భూములన్నింటిని తెలంగాణ ప్రభుత్వం మాగాణి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందన్నారు. అనంతరం రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఆవుల రామారావు, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ వెంపటి పద్మ మధుసూదన్, కౌన్సిలర్లు తిపిరిశెట్టి రాజు సుశీల, షేక్ మదార్, కట్టెబోయిన జ్యోతి శ్రీనివాస్, అలవాల అపర్ణ వెంకట్, గుండెల సూర్యనారాయణ, అల్వాలపురం సర్పంచ్ మీసాల శోభారాణి, ఉపసర్పంచ్ పోటు ఆదినారాయణ, మామిడి రామారావు, అనంతు సైదయ్య, కమతం వెంకటయ్య, సంపెట ఉపేందర్, నాయకులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు విప్పకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి

కోదాడ టౌన్, జూన్ 3 ప్రభాతవార్త



విప్పకుంట్ల జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శప్రాయుడని కోదాడ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డిలు అన్నారు. శనివారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆయన సంతాప సభలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి ఉన్నత చదువులు చదువుకుని అనంతరం రైతులకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో కోదాడలో సింధూర ఫెర్టిలైజర్స్ స్థాపించి గ్రామీణ ప్రాంత రైతులందరికీ నమ్మకమైన సేవలందిస్తూ ప్రజాధరణ సంపాదించుకున్నారన్నారు. తనదైన సేవాగుణంతో కష్టాల్లో ఉన్న ఎంతో మందికి సహాయ సహకారాలు అందించారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. వారి అకాల మరణం వారి కుటుంబంతో పాటు సమాజానికి తీరని లోటన్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు, పద్మావతిరెడ్డి, నాయకులు శశిధర్‌రెడ్డి, ముత్తవరపు పాండురంగారావు, వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, బొబ్బా భాగ్యరెడ్డి, సాముల శివారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, ఎంపిపి కవితారెడ్డి, జాస్తి సుబ్బారావు, దేవబత్తిని నాగార్జున, భరత్‌రెడ్డి, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, వంగవీటి రామారావు, చిన్నపరెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గుజ్జలో బడి బాట

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 3 ప్రభాతవార్త

జుప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గుజ్జలోని హరిజన వాడలో సర్పంచ మైల యాదవరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ యాదిరెడ్డిలు పాల్గొని ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడీడు పిల్లలను ప్రభుత్వ బడులల్లోనే చేర్పించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నందికొండ శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## రైతు రాజ్య స్థాపనే ధ్యేయంగా కృషి

కోదాడ రూరల్, జూన్ 3 ప్రభాతవార్త



రైతు రాజ్యస్థాపనే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపిపి కవిత రాధారెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని గుడిబండ రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవం సందర్భంగా రైతులతో కలిసి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో రైతుబంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు వంటి విప్లవాత్మక పథకాలతో తెలంగాణ ఆవిర్భావం నుండి నేటి వరకు వ్యవసాయం దాని అనుబంధ రంగాలకు రూ. 4.50 లక్షల కోట్లను కేటాయించి దేశం అబ్బురపడే విధంగా చేసిన ఘనుడు కెసిఆర్ అన్నారు. రైతుల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి అమలు చేసిందన్నారు. భారతదేశానికి ధాన్యాన్ని అందించే రాష్ట్రంగా ముందు వరుసలో తెలంగాణ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అలివేలు మంగమ్మ, దొంగల లక్ష్మీనారాయణ, పాముల మస్తాన్, ఏవో రజిని, కోఆప్షన్ సభ్యులు ఉద్దండు, సొసైటీ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, అంజిరెడ్డి, సలీం, నాగేంద్రబాబు, పంచాయితీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## రైతు పక్షపాతిగా కెసిఆర్ సర్కార్

### - ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దామరచర్ల జూన్ 3 ప్రభాతవార్త



తెలంగాణలో బిఆర్ఎస్ సర్కార్ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే నలమోతుభాస్కర్‌రావు అన్నారు. శనివారం దామరచర్ల, కొండ్రపోల్, వీర్లపాలెం తదితర గ్రామాలలో రైతువేదికలలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వ్యవసాయాధికారులు నిర్వహించిన రైతు సదస్సులలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లలో కోలాటాలు, డిజె సంగీత హోరుతో ఊరేగింపుగా రైతువేదికలవద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రావు మాట్లాడుతూ వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా అందించడమే కాకుండా ప్రతి కారుకు ఎకరాకు రూ.5వేల చొప్పున పెట్టుబడిని రైతుబంధుపథకం ద్వారాఅందిస్తున్నామని, ప్రమాదవశాత్తు రైతు మరణిస్తే రైతుబీమా పథకం కింద రూ.5లక్షలు కుటుంబానికి చెల్లిస్తున్నారని, మద్దతు ధరతో ధాన్యం కొనుగోళ్ళ పారదర్శకంగా చేపడుతుందని, రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణప్రభుత్వం పని చేస్తుందని, భారతదేశం మొత్తం తెలంగాణ రైతు పథకాల పట్ల ఆసక్తిగా ఎదురు చూస్తుందన్నారు. అనంతరం ఉత్తమ రైతులకు సన్మానం నిర్వహించారు. రైతుపథకాల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ గణేష్, ఎండిఓ జానయ్య, వ్యవసాయాధికారులు కళ్యాణచక్రవర్తి, రైతు సమన్వయ సమితిమండల అధ్యక్షుడు వీరకోటిరెడ్డి, డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, పడిగపాటి కోటిరెడ్డి, ఎండియూసుఫ్, పి.వెంకటేశ్వర్లు, సోము సైదిరెడ్డి, బాలసత్యనారాయణ, ఎంపిపి ధీరావత్ నందిని, జడ్‌పిటిసి ఆంగోతు లలిత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

*గరిడేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



మండలంలోని అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్త రేవూరి శ్రీనివాస్ కొద్దిరోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. బాధితుని కుటుంబానికి శనివారం పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అందచేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

*నేరేడుచర్లటౌన్ జూన్ 3 ప్రభాతవార్త*



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని తహసిల్దార్ వి.సరిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధా యులు ఎల్.శ్రీనివాస్‌లు అన్నారు. శనివారం బడిబాట కార్యక్రమం ప్రారంభంరోజు స్థానిక శివాజీనగర్‌లో పాఠశాల సిబ్బందితో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పడ్డాయని, డిజిటల్ విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత దుస్తులు, ఉచిత నోట్‌పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం ప్రభుత్వ పాఠశాలలో అందుతుందని ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రణపంగు నాగయ్య, ఇంజమూరి వెంకటయ్య, ఉపాధ్యాయులు నర్స కుమారి, వెంకటేశ్వరరావు, ప్రబాకర్‌రెడ్డి, రషీద్‌ఖాన్, అన్నపూర్ణ, కల్యాణి, భవాని,స్రవంతి, లాల్‌సాబ్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో పెళ్లి డెకరేషన్ సామాగ్రి దగ్ధం

*నేరేడుచర్లటౌన్ జూన్ 3 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మున్సిపాల్టీపరిధిలోని ఎ-1 ఫంక్షన్‌హాల్‌లో వివాహ శుభ కార్యాలకోసం వచ్చిన పెళ్లి డెకరేషన్ సామాగ్రి శనివారం అగ్ని ప్రమాదంలో దగ్ధమై భారీగా ఆస్తినష్టం వాటిల్లింది. ఫంక్షన్‌హాల్ పొలాలకు అనుకొని ఉండటంతో కొందరు రైతులు వరికొయ్యలకు నిప్పంటించగా మంటలు వ్యాపించి శుభకార్యాలకు డెకరేషన్ కోసం ఉంచిన సామాగ్రికి అంటుకొని దగ్ధమైంది. గరిడేపల్లి మండలకే ంద్రానికి చెందిన మచ్చ మధు శుభకార్యాలకు, పెళ్లిళ్లకు డెకరే షన్ చేస్తూ జీవిస్తున్నాడు. ఈ అగ్ని ప్రమాదంతో సుమారు రూ.10 లక్షలకు పైగా సామాగ్రి దగ్ధమైంది. సంబందిత రైతులపై చర్యలు తీసుకొని తమకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతున్నారు.

## హుజూర్‌నగర్ ప్రభుత్వ హాస్పటల్‌కు కాయకల్ప అవార్డు


*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 3 ప్రభాతవార్త*

జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రభుత వ్ం సంయుక్త ఆధ్వర్యంలో అందజేసే కాయకల్ప అవార్డు హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి 70శాతం స్కోరింగ్‌తో మొట్టమొదటిసారి అవార్డు గెలుచుకోవడం జరిగిందని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కరణ్‌కుమార్ శనివారం తెలి పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస ్పటల్‌లో బయోమెడికల్ వేస్టేజి నిర్వహణ, ఇన్ఫెక్షన్ సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, పారిశుద్ధ్య రికార్డుల నమోదు, సిబ్బంది పనితీరు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని జాతీయ ఆరోగ్యమిషన్ బృందం ఫిబ్రవరినెలలో హాస్పటల్‌ను పర్యవేక్షించి స్కోరింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది సమిష్టి కృషితోనే ఈ గురి ్తంపు లభించిందన్నారు. ఆస్పత్రికి అవార్డు రావడంతో వైద ్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

# పేదింట పెళ్లిలో సందడి చేసిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

### ఆదరించిన నాయకుడికి ఆహ్వానం - మురిసిన పేద కుటుంబాలు

*గరిడేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



ఒక నిరుపేద కుటుంబంలో పెళ్లి జరిగింది...ఎవరు పట్టించుకోని వారిని....తమని ఆదరించిన ఎమ్మెల్యేను కలిసి మనసారా పెళ్లికి ఆహ్వానించారు....మా యింట జరిగే పెళ్లికి ఎమ్మెల్యే వస్తారా... ఓట్లకోసం వస్తారు గాని మీ చోద్యంగాని ....అంటు ఆ నిరుపేద కుటుంబాలు నిట్టూర్చగా....వారంతా ఊహించని విధంగా ఆయింట పెళ్లికి ఎమ్మెల్యే రావటంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి... .ఎమ్మెల్యే రావడంతో ఆనిరుపేద కుటుంబాలన్ని మురిసాయి..ఇదంతా గరిడేపల్లి మండలంలోని కట్టవారిగూడెం గ్రామంలో బ్రిడ్జి కాలనీలో శని వారం చోటుచేసుకుంది.... కట్టవారిగూడెం గ్రామ శివారులో బ్రిడ్జి కాలనీలో సుమారు 30 కుటుంబాల కు పైగా నిరుపేద,అట్టడుగు వర్గాలకు చెందినవారు నివసిస్తున్నారు. గంగిరెద్దులను ప్రదర్శించుకుంటు జీవనం సాగించే ఈ కుటుంబాలకు అవసరమైన కనీస సదు పాయాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వాటిని వెంటనే పరిష్కరించారు. కాలనీలో సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యం, కరెంటు సదుపాయం, చిన్నచిన్న కమతాలతో వ్యవసాయం చేసుకునేవారికి అవసరమైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను ఏర్పాటు చేశారు. అడిగిందే తడువుగా సమస్యలు పరిష్కరించి తమ కుటుంబాలను ఆదరించిన ఎమ్మెల్యేను అబి మానంతో కాలనీలో జరుగుతున్న పెళ్లికి ఆహ్వా నించారు. అభిమానంతో పిలిచిన ఆ నిరుపేద కుటుంబంలో జరిగే శుభకార్యంలో పాల్గొని తన అభిమానాన్ని సైతం చాటు కున్నాడు. కట్టవారి గూడెం గ్రామశివారులో బ్రిడ్జి కాలనీకి చెందిన మాదాసు రాములు, చుక్కమ్మల కుమారుడు నాగరాజు వివాహం వేడుకలో ఎమ్మెల్యే సైదిరెడ్డి పాల్గొని సందడి చేశారు. నూతన వధూవరులను ఆశిర్వదించి కాలనీ వాసులతో కాసేపు ముచ్చ టించి వారి బాగో గులను అడిగి తెలుసు కున్నారు. ఆదరించిన ఎమ్మెల్యేను ఆహ్వా నించగా....అభిమానంతో వచ్చి సందడి చేసి అట్టడుగువర్గాలకు సైతం నేను అండగా ఉంటాను అనే సంకేతాలందించినట్టుగా ఉందంటు అక్కడ ఉన్న జనం చర్చించుకోవటం కనిపించిది. ఎమ్మెల్యే వెంట కట్టవారిగూడెం సర్పంచు మీసాల అపర్ణ, ఉప సర్పంచు గందె ఉపేందర్‌రావు, గందె అంజయ్య, కీత జనార్ధన్, ఖాదర్, రఫీ, మీసాల వెంకటేశ్వర్లు, బెక్కం శ్రీనివాస్, వార్డు సభ్యులు బాల్దూరి విజయారామారావు, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

*గరిడేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ దశాబ్ధి ఉత్స వాల్లో భాగంగా రెండోరోజు మండలంలో రైతు దినోత్స వ కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని పలు గ్రామా ల్లో రైతు దినోత్స వ వేడుకలను చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగానికి జరిగిన మేలు రైతులకు అందించిన పథకాలపై చర్చించారు. మండలంలోని పొనుగోడు గ్రామంలో సర్పంచు జోగు సరోజనీ ఆధ్వర్యంలో రైతులు ర్యాలి నిర్వహించారు. అనంతరం రైతు వేదికలో సమావేశం ని ర్వహించారు. పొనుగోడు గ్రామంలో 2018 నుంచి ఇప్పటివరకు 30కోట్ల 32లక్షల రూపాయలను రైతుబంధు ద్వారా, రైతుబంధు ద్వారా 34 మందికి కోటి 70లక్షలు అందినట్లు వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అనంతరం వ్యవసాయంలో పచ్చిరొట్ట ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. సమావేశం అనంత రం రైతులతో కలిసి అందరు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పొనుగోడు, అప్పన్నపేట సర్పంచులు జోగు సరోజని, ఎడవెల్లి చంద్రారెడ్డి, ఎంపిటిసిలు కడప ఇసాక్, రామ్‌మల్లమ్మ, పొనుగోడు రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అనంతు చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి సైదులు, సుమిత, జిల్లా ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, నాగేందర్, ఏఇవో గోపి, సహకార బ్యాంకు సిఇవో ఉపేందర్, జోగు అరవిందరెడ్డి, నాగయ్య,కిషోర్‌తో పాటు గ్రామపెద్దలు తదితరులు పా ల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

**- జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య**

*నేరేడుచర్లరూరల్ జూన్ 3 ప్రభాతవార్త*




ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని నేరేడుచర్ల జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య అనా న్నరు. శనివారంనేరేడుచర్ల మండలం దిర్శించర్లలో ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, పురప్రముఖులతో వీధుల్లో ర్యాలీ నిర్వహించిన సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కలి ్పస్తున్న మెరుగైన సదుపాయాలు, ఉత్తమ విద్యాప్రమాణా ల గురించి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అవసం మైన సమర్ధవంతమైన విద్యాబోధన అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదానోపాధా ్యయులు బట్టు మధు, ఎస్ఎంసి చైర్మన్ వరాల కిరణ్మయి, సభ్యులు కుంటిగొర్ల సైదు లు, జొన్నలగడ్డ శ్రీను, ఉపాధా ్యయులు వి.శ్రీనివాస రావు, శ్రీనివాస్, ఎ.అశోక్‌కుమార్, ఎన్.విజయ్‌కుమార్, ఎన్.యాదగిరి, స్వాతి, ఎన్.కోటిరెడ్డి, బి.వెంకటకృష్ణ, బి.శంకర్, చిట్యాల వినోద్, రాపోలు మహేష్, వరాల సైదు లు, వెంకటేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు సంబరాలు

*మఠంపల్లి జూన్ 3 ప్రభాతవార్త*

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాలలో భాగంగా రెండవరోజైన శనివారం మండలవ్యాప్తంగా రైతు సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు ట్రాక్టర్, బైక్ రా ్యలీలతో రైతువేదికల వద్దకు చేరుకున్నారు. మండల వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాలలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మఠంపల్లి క్లస్టర్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి గ్రామసర ్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, పార్టీ సినియర్ నాయకులు గుండా బ్రహ్ ్మరెడ్డి, ఎంపిపి ముడావత్ పార్వతి, జడ్‌పిటిసి బాణోతు జగన్‌నాయక్‌లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతు ప్రభుత్వమని, రాష్ట్రంలోని ప్రతి రైతుకు రైతుబంధు, రైతుబంధులాంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని, వ ్యవసాయంలో నూతన సాగు విధానాలను ఆలోచించి ఎక్కువ దిగుబడి వచ్చే ్ వి ధంగా వ్యవసాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సైదమ్మ, క్లస్టర్ ఇంఛార్జ్ శ్రావ్య, వర్ధాపురం ఎంపిటిసి జ్యోతి, అశోక్‌నాయక్, రైతులు సాముల పుల్లారెడ్డి, శ్రీకాంత్, నాగరాజు, ఓబుల్‌రెడ్డి, మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## షాపింగ్‌మాల్‌లో బంగారు గొలుసు మాయం

మిర్యాలగూడ క్రైం, జూన్ 3 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని చైన్నైషాపింగ్‌మాల్‌లో దుస్తులు కొనేందుకు వెళ్లిన మహిళ మెడ మీద ఉన్న బంగారు గొలుసు మాయమైన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. హుజూర్‌నగర్‌కు చెందిన ఎస్‌కె షమీమ్ అనే మహిళ చైతన్యనగర్‌లోని బంధువుల ఇంటికి వచ్చింది. శుక్రవారం సాయంత్రం చైన్నైమాల్ షాపింగ్‌కు వెళ్లింది. ఈ క్రమంలో తమ మెడలోన ఉన్న 15 గ్రాముల బంగారు గొలుసు జారి పడిపోయింది. గొలుసుపోయిన విషయమై షాపింగ్‌మాల్ నిర్వాహకులను సిసి పుటేజి పరిశీలించమని కోరగా నిరాకరించడంతో శనివారం బాధితురాలు ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ బడులు సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ రూరల్, జూన్ 3 ప్రభాతవార్త




అర్హులైన ఉపాధ్యాయులు కలిగిన ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థుల తల్లిదండ్రులు అదరించాలని టిఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఉబ్బపల్లి మధు సూదన్ అన్నారు. శనివారం పట్టణంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల అధ్వర్యంలో నిర్వహించిన జయశంకర్ బడిబాటలో పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ చదువులు వద్దు..ప్రభుత్వబడులే ముద్దు అన్నారు. ప్రభుత్వ విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, ఉచిత యూనిఫామ్, మధ్యాహ్నభోజనం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటి చైర్మన్ చిలుముల లక్ష్మినర్సింహ, ప్రధానోపాధ్యాయుడు స్మైలన్, టీచర్లు ఝాన్సీ, రాణి, కల్పన తదితరులు ఇంటింటి ప్రచారం చేశారు.

## వ్యవసాయ రంగంలో రాష్ట్రం అభివృద్ధి సాధించింది

రామన్నపేట, జూన్3 ప్రభాతవార్త



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో సమూల మార్పులు చేపట్టడంతో ఆ రంగం ఎంతో అభివృద్ధి సాధించిందని సర్పంచి యాదాసు కవితాయాదయ్య, ఏ.పి.వో వెంకన్నలు స్పష్టం చేశారు. తెలంఆణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని మునిపంపులలో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందని, రైతుబంధు ద్వారా పెట్టుబడి అందించడమే కాకుండా రైతుభీమాను వారి కుటుంబాలకు అందిస్తుందని తెలిపారు. అలాగే రాష్ట్రం ఆవిర్భావ అనంతరం రైతులు అధిక దిగుబడులు సాధించడానికి ఆధునిక పద్దతులలో వారికి వ్యవసాయం పట్ల అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. అనంతరం తెలంగాణ రాకముందు వచ్చిన తర్వాత వారి జీవితాల్లో ఏర్పడిన తారతమ్యాలను వివరిస్తూ ప్రభుత్వంపై వారికి పెరిగిన విశ్వాసాన్ని తెలియజేశారు. ఈ సమావేశంలో సర్పంచులు కడమంచి సంధ్యస్వామి, పిట్ట కృష్ణారెడ్డి, మెట్టు మహేంధర్‌రెడ్డి, ఎం.పి.టీ.సి పారిజాతముకుందం, రైతుబంధు సమితి గ్రామ అద్యక్షులు యాదయ్య, కిషన్‌రావు, రవీందర్‌రెడ్డి, భద్రయ్య, ముత్యంరావు, పద్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శులు చంద్రశేఖర్, వేణు, వెంకటేష్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కుంటుంబానికి అండగా ఉంటాం

నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త

మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చిక్కుల లింగయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా శనివారం ఆయన దశదిన కర్మ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి పాల్గొని మృతుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారికి అండగా ఉంటామని అన్నారు.కార్యక్రమంలో కిట్టు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం: ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ రూరల్, జూన్ 3 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి వేడుకల్లో భాగంగా శనివారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా రైతువేదికల్లో రైతు సభలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సిఎం కెసిఆర్ రైతుబాంధవుడు అని రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రుణమాఫి, భీమా, మద్దతు ధర అందిస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ అన్నారు. రైతుల భాగస్వామ్యంతో దశాబ్ధి ఉత్సవాలు జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. ఉత్సవాల్లో భాగంగా చెరువుల వద్ద వేడుకలు విజయవంతం చేయాలన్నారు. వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు రైతులు పెద్ద సంఖ్యలో ఎడ్లబండ్లు,ప్రభలు, కోలాట నృత్యాలు చేస్తూ రైతువేదిక వద్దకు ర్యాలీగా బారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, అర్డీఓ



చెన్నయ్య, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ సంజీవరెడ్డి, ఎడి వెంకట్‌రెడ్డి, ఎఓ స్టెపీగ్రామ్, మండల క్లస్టర్ ఇంచార్జి, ఎఇఓ అజ్మీరా సైదులు, బిఆర్ఎస్ నాయ కులు వేణుగోపాల్‌రావు, వింజం శ్రీధర్, కోటేశ్వర్ రావు, మదార్‌బాబా, సర్పంచులు దుండిగాల యాదమ్మశ్రీనివాస్, దాములూరి రంగా రావు, ధరావత్ రామచందర్‌నాయక్, భాణోవత్ కళమ్మసైదానాయక్, సూర్యనాయక్, కో–అపరేటివ్ అసిస్టెంట్ మేనేజర్ రజిత్‌కుమార్, కార్యాలయ సూపరింటెండెంట్ పి.కరుణాకర్‌రావు, రీజినల్ మేనేజర్ కృష్ణవేణి, హర్టికల్ అధికారి రవి కుమార్, ఎంపిటిసిలు, ఎపిఎంలు కృష్ణమూర్తి, శేషన్న, సిసి హైమావతి, సిఇఓ లచ్చయ్య,



పంచాయతీ కార్యదర్శులు చందర్‌నాయక్, రుషిక తదితరులు పాల్గొన్నారు.

### అలగడపలో..

మిర్యాలగూడ మండలం అలగడప క్లస్టర్‌లో రైతులు ప్రజలతోన కలిసి రాష్ట్ర అగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచులు భోగబోయిన రాజుయాదవ్, జయమ్మ, నాయకులు పూసపాటి రాజయ్య, చంద్రారెడ్డి, నందకిశోర్, జెట్టి లింగయ్య, అర్ఐ సత్యనారాయణ, ఎంపిఓ వీరారెడ్డి, తలకొప్పల సైదులు, కార్యదర్శులు శ్రీకాంత్, గాయత్రి, జగదీష్, వెంకట్, సూర్యభవాని, శైలజ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్‌గా రాములుగౌడ్

### ఎమ్మెల్యే చిరుమర్తి చేదులమీదుగా నియామకపత్రం

కట్టంగూర్, జూన్ 3 ప్రభాతవార్త

రైతు సమన్వయ సమితి(ఆర్ఎస్ఎస్) మండల కోఆర్డినేటర్‌గా మండలంలోని చెర్వుఅన్నారంనకు చెందిన మాజీ ఎంపిటిసి, బిఆర్ఎస్ మండల నాయకులు గుండగోని రాములుగౌడ్ నియామకం అయ్యారు. ఈమేరకు కట్టంగూర్ మండలకేంద్రంలోని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతులమీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ రాములుగౌడ్ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రైతు సమన్వయ సమితి కమిటీలు పనిచేయాలని సూచించారు. ఈసందర్భంగా మండల కోఆర్డినేటర్‌గా నియమితులైన గుండగోని రాములుగౌడ్‌ను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి, ఎంపిపి జెల్లా



ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్,మండలపార్టీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, నకిరేకల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, వైస్ ఎంపిపి గడుసు కోటిరెడ్డిలతోపాటు పలువురు నాయకులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండలకేంద్రానికి అంతటి అంజయ్య, మేడి వెంకన్నలు రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్లుగా నియమితులయ్యారు.

## కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలి

డిండి, జూన్ 3 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం వేగవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర నాయకులు వడ్త్య రమేష్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన డిండిలోని వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. తక్షణమే ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మూడవత్ మల్లేష్ నాయక్, బీసీ సెల్ మండల పార్టీ ప్రెసిడెంట్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పిర్ మొహమ్మద్, దిండి మాజీ ఉపసర్పంచి పొలం లక్ష్మణ్, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోల వెంకటేష్, ఎస్సీసెల్ మండల నాయకులు అవుట మల్లేష్, ప్రసన్నకుమార్, బల్మూరి మెడికల్ మొహమ్మద్ గౌస్ సాయిబాబు, సింగరాజుపల్లి మాజీ సర్పంచి వెంకటయ్య,మూడవతు హరిచందు, మూడవత్ దీప్లా మూడవత్ సతీష్ నాయక్,ఆబోతు గోపాల్ నాయక్, రుద్ర శివ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు

నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త



రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసార్ అనేక సంక్షేమ పథకాలనను అమలు చేస్తున్నారని, దేశంలో ఎక్కడ ఆలేని విధంగా రైతు బంధు, రైతు భీమా కల్పిస్తున్నారని నల్లగొండ జిలా ప్రజాపరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నార్కట్‌పల్లి మండల రైతు వేదికలలో రైతు దినోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమాలలో భాగంగా మండలంలోని నార్కట్‌పల్లి, నెమ్మాని, అక్కెనపల్లి,అమ్మనబోలు గ్రామాలలో రైతువేదికలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిధిగా హాజరయి మాట్లాడారు.గత దశాబ్ది కాలంలో వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన వివిధ పథకాలను, సాధించిన అభివృద్ధిని ఆయన వివరించారు.అధికారులు, నాయకులు, రైతుల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయడం పట్ల వారు అభినందనలు వ్యక్తం చేశారు.కార్యక్రమాలలో రైతు సమన్వయసమితి మండల అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్‌లు కసిరెడ్డి మధుసుధన్ రెడ్డి, రేగట్టె నారాయణ రెడ్డి, ఆయా క్లస్టర్ గ్రామాలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు, సభ్యులు, రైతులు, ప్రత్యేక అధికారులుగా జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య, తహశిల్దార్ సైదులు, ఎంపిడిఓ యాదగిరి, ఏపిఎం శ్రీనివాస్, ఎంఏఓ గిరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా సురేందర్‌నాయక్

**తుంగతుర్తి 03 ప్రభాతవార్త**



తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా నూతనకల్ మండల కేంద్రానికి చెందిన సురేందర్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు మార్కెట్ కమిటీ నూతన పాలక మండలి ఏర్పాటు కోసం ఉత్తర్వులు వెలువడ్డాయి. తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ రిజర్వేషన్ల భాగంగా చైర్మెన్ పదవి ఈసారి గిరిజనులకు (ఎస్టి)కి దక్కింది. దీంతో చైర్మెన్ పదవికి నూతనకల్ మండల పరిధిలోని తాళ్లసింగారం సోమల తండాకు చెందిన సీనియర్ నాయకులు గుగులోత్ సురేందర్ నాయక్, వైస్ చైర్మెన్ పదవిని తుంగతుర్తి మండల పరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి నియమితులయ్యారు. డైరెక్టర్లుగా 18 మందిని నియమించారు. డైరెక్టర్లుగా బద్దం వెంకటరెడ్డి (నూతనకల్), గాజుల తిరుమలరావు (ఎడవెల్లి), బోళ్ల గంగయ్య (లింగంపల్లి), తీగల వెంకన్న (గుమ్మడవెల్లి), లింగారెడ్డి (పోలుమల్ల), తిరుమలరావు (చిన్నమిలా), భూసాని ఉమా మహేష్ (గోరంట్ల), బానోతు భగవాన్ (గుడి తండా), కొండగడుపుల పద్మ (వెంపటి), తాళ్లపెల్లి యాదగిరి (గొట్టిపర్తి)లు నియమితులయ్యారు. ట్రేడర్స్ డైరెక్టర్లుగా గోపగాని శ్రీనివాస్, పులుసు వెంకటనారాయణ, రైతు సేవా సహకార సంఘం చైర్మెన్ గుడిపాటి సైదులు, డైరెక్టర్లుగా ఉన్నారు. ఈ మేరకు చైర్మెన్‌గా నియమితులైన సురేందర్ నాయక్ మాట్లాడుతూ తనను మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా ఎంపిక చేయడం పట్ల స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్, జిల్లా మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నూతన వ్యవసాయ మార్కెట్ పాలక మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం చేయనున్నట్లు తెలిపారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం

**మునగాల, జూన్ 3 ప్రభాతవార్త**




రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలుస్తూ నేడు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నేలమర్రి రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్, సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించడంతో పాటు పండించిన ధాన్యాన్ని రైతుల కల్లాల వద్దే మద్దతు ధరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్‌ఎస్ అన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అన్న మాటలను నిజం చేస్తూ నేడు రాష్ట్రంలో రెండు కోట్ల ఎకరాలను సాగులోకి తెచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కోదాడ నియోజకవర్గంలో మునగాల, నడిగూడెం, మోతె మండలాల్లో నెర్రలు బారిన ఈ నేల దశాబ్ద కాలంలోనే వేల ఎకరాల పచ్చని మాగాణమైందన్నారు. కరువు నేలగా అల్లాడిన తెలంగాణ నేడు దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందన్నారు. సీఎం కెసిఆర్ నాయకత్వంలోని కిసాన్ సర్కార్ దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నకు అందిస్తున్న వరాల వల్లనే అద్భుతం ఆవిష్కృతమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కిషోర్‌కుమార్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, ఎడిఎ వాసు, నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, తహసీల్దార్ జవహర్‌లాల్, డిఎల్‌పీవో శ్రీరాములు, ఆయా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు నర్రా వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, లింగయ్య యాదవ్, కృష్ణమాచారి, నాగిరెడ్డి, రైతులు, వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి

**అనంతగిరి, జూన్ 3 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని త్రిపురవరం రైతు వేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ, వ్యవసాయ రంగానికి నాణ్యమైన ఉచిత నిరంతర విద్యుత్ సరఫరాతో చివరి భూములకు సాగు నీరందించేలా అన్ని రకాలు చర్యలు తీసుకుని వ్యవసాయాన్ని పండుగలా మార్చారన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు గాను ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు ఆర్థికంగా బలోపేతమయ్యేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందన్నారు. గత పాలకుల హయాంలో దండగలా మారిన వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత సీఎం కెసిఆర్‌దేనన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ ముఖ్య అతిధిగా పాల్గొని రైతులనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ రంగంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సీఎం కెసిఆర్ రైతు సంక్షేమానికి పెద్ద పీట వేశారన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, పీఎసిఎస్ చైర్మన్‌లు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ నుండి బిజెపిలో చేరిక

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ అధ్యక్షుడు 2వ వార్డు కౌన్సిలర్ చిర్రబోయిన హనుమంతు ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన 50 మంది బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య ఆధ్వర్యంలో శనివారం బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఒర్సు ఎల్లయ్య, వంశీ, వెంకన్న, ఇద్దయ్య, మల్లేష్, వెంన్న, పెద్ద ఎల్లయ్య, రాములు, చిన్న మల్లయ్య, చిన్న వెంకన్న, అశోక్, శిరీష, ఝాన్సి, చిన్న సరిత, మౌనికలతో పాటు 50 మంది బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బంగారు స్వామి, అడ్డగూడూర్ మండల అధ్యక్షుగు కడియం సోమన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు మూల వెంకట్‌రెడ్డి, దీనదయాళ్, యాదగిరి, వెంకన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**తిరుమలగిరి 03 ప్రభాతవార్త**

ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొట్టగా మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ జిల్లా పెద్ద వంగర మండలం కొరిపల్లె గ్రామానికి చెందిన తేలుకుంట్ల నరేష్ స్వరూప ఇద్దరు పిల్లలతో టివిఎస్ ఎక్సెల్‌పై వెళ్తుండగా తొండ గ్రామ శివారులో టివిఎస్ వాహనాన్ని వెనక నుండి లారీ ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న స్వరూప(30) పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. నరేష్ ఇద్దరు ఆడపిల్లల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతి రోజు వ్యాయామం చేయాలి


**నడిగూడెం, జూన్ 3 ప్రభాతవార్త**



సైకిల్ తొక్కడం వలన ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని, ప్రతి రోజు వ్యాయామం చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక సబ్ సెంటర్ పరిధిలో సైకిల్ తొక్కడం వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. జీవన విధానంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆహారపు అలవాట్లలో అన్ని సమపాళ్లలో ఉండాలన్నారు. సిగరెట్లు, మద్యపానానికి దూరంగా ఉండాలని సూచించారు. బిపి, షుగర్, క్యాన్సర్ నుండి రక్షణ పొందాలంటే శారీరక శ్రమ అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖానా వైద్యాధికారి హరినాథ్, కళావతి, విజయ్‌కుమార్, రాధ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ కోచ్ కోర్సుకు ఎంపికైన వేణు

**అనంతగిరి, జూన్ 3 ప్రభాతవార్త**



పంజాబ్‌లోని పాటియాలా సెంటర్‌లో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బాస్కెట్‌బాల్ స్పెషల్ కోచ్ కోర్సుకు మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన గాదె వేణుగోపాల్ ఎంపి కయ్యారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి తాను ఒక్కడినే ఎంపిక కావడం పట్ల సంతోషంతో పాటు గర్వకారణంగా ఉందని వేణు తెలిపారు. అనేక సంవత్సరాలు అనుభవం కలిగిన కోచ్‌లుగా వ్యవహరించిన వారి వద్ద కోచింగ్ తీసుకోవడం చాలా గొప్ప విషయమన్నారు. 45 రోజుల పాటు ఈ కోచింగ్ ఉంటుందని, కోచింగ్ ముగిసిన అనంతరం అనేక మంది విద్యార్థులను బాస్కెట్‌బాల్ క్రీడలో రాణించేలా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ సందర్భంగా వేణును గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు, ఎంపిటిసి గింజుపల్లి రమేష్‌లు ప్రత్యేకంగా అభినందించారు.

# సర్కారు బడుల్లో కార్పోరేట్ విద్య

## మన ఊరు - మన బడితో మారిన ప్రభుత్వ

## పాఠశాలల రూపురేఖలు

**మునగాల, జూన్ 3 ప్రభాతవార్త**

సర్కారు బడుల్లో కార్పోరేట్ స్థాయి విద్య అందుతుందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి బాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో విద్యాభోదన, వసతులు కల్పించేందుకు మన ఊరు – మన బడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్చాలన్నారు. ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు, నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండి సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు



# అక్రమ కట్టడాలకు అడ్డాగా మారిని నాగార్జున సాగర్

## సెక్యూరిటీ జోన్‌లో సైతం కబ్జా

*నాగార్జునసాగర్, జూన్ 3, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్‌ను తెలంగాణ ప్రభుత్వం మున్సిపాలిటీగా ప్రకటించి అభివృద్ధి చేద్దామని సదుద్దేశంతో చేస్తే ఇక్కడ ఉన్న అక్రమార్కులు కనిపించిన ఖాళీ స్థలాలను ఎక్కడికక్కడ ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్నారు. లక్షల రూపాయల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అమ్ముకుంటుంటే అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం గమనార్హం. నాగార్జునసాగర్‌ను మున్సిపాలిటీగా ప్రకటించినప్పటి నుండి సాగర్ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు విలాసవంతమైన జీవనం గడపడానికి సాగర్‌లోని స్థలాలను ఆక్రమించి ఏదేచ్ఛగా బహుళ అంతస్తులు బిల్డింగ్‌లు కడుతున్నారు.





డ్యామ్ నిర్మాణ సమయంలో ఇక్కడ ఉన్న ప్రభుత్వ ఉద్యోగుల కొరకు నిర్మించిన క్వార్టర్లు రాజకీయ నాయకులు వాళ్ళ అనుచరులకు అడ్డాగా మారాయి. నాగార్జునసాగర్ సెక్యూరిటీ జోన్‌గా గత 20 సంవత్సరాల నుండి కొనసాగుంది. నాగార్జున సాగర్‌కు ఉగ్రవాదుల ముప్పు ఉన్నదని నిఘా వర్గాలు హెచ్చరిండంతో ప్రభుత్వాలు సెక్యూరిటీ జోన్ ఏర్పాటు చేసి ఎస్పిఎఫ్ బలగాలతో రక్షణ చర్యలు చేపడుతున్నారు. గతంలో ఏ రాజకీయ నాయకులు వచ్చిన విజయవిహారి అతిధి గృహంలో బస చేసేవారు. ప్రస్తుతం మున్సిపాలిటీ అయినాక అందరూ రాజకీయ నాయకులు ప్రభుత్వ క్వార్టర్లను తమ సొంత పేర్లపై అలాట్ చేసుకొని వాటిని విలాసవంత భవనాలుగా మార్చుకుంటున్నారు. అక్రమ కట్టడాలపై మాకు ఫిర్యాదు అందలేదు. మా దృష్టికి తీసుకొస్తే చర్యలు తీసుకుంటామని పెద్దవూర తహాశీల్దార్ సైదులు తెలిపారు.

# నేడు తెలంగాణ జన సమితి ప్లీనరీ

*సూర్యాపేట రూరల్, జూన్ 3 ప్రభాతవార్త*

నేడు సూర్యాపేటలో నిర్వహించనున్న తెలంగాణ జన సమితి ప్లీనరీకి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులతో రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కోదండరాం అధ్యక్షతన ప్లీనరీ నిర్వహించనున్నారు. ప్లీనరీ విజయవంతం కోసం తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా భారీగా ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రచార రథాలు, కరపత్రాలు, వాల్‌పోస్టర్లు, వాల్ రైటింగ్స్‌తో వాడవాడలా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల సందర్భంలో జరుగుతున్న ప్లీనరీ కావడంతో పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ ప్లీనరీలో తొమ్మిదేళ్ల తెలంగాణలో జరిగిన వైఫల్యాలపై, కెసిఆర్ ప్రభుత్వం విధానాలపై ఇతర పార్టీల వైఖరిపై చర్చించనున్నారు. మారాల్సింది పాలకులు మాత్రమే కాదని పాలనా విధానాలని, రాజకీయ దృక్పథమని, ఈ రాజకీయాల మార్పు కోసం ప్రజాస్వామిక సామాజిక తెలంగాణ నిర్మాణం కోసం కావాల్సిన కార్యాచరణ 20 తీర్మానాల రూపంలో ప్లీనరీలో చర్చ జరగనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ పాత్రికేయులకు తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు సూర్యాపేటకు చేరుకోనున్న కోదండరాంకు పార్టీ కార్యకర్తలు భారీగా స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేశారు. పట్టణంలో ఫ్లెక్సీలు, జెండాలతో అలంకరించారు.



# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*

తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి, వాసాలమర్రి, మాదాపూర్, పల్లెపహాడ్, దత్తాయిపల్లి, గంధమల్ల క్లస్టర్ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసాలమర్రి రైతు వేదికలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించి రైతు దినోత్సవ వేడుకలకు సందర్భంగా ముఖ్యఅతిధిగా ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్ పాల్గొని మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నుండి 2014 -2023 వరకు వ్యవసాయ రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి అభివృద్ధి పనులను వివరించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ రైతు పక్షపాతి అని అన్నారు. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు రైతులకు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. రైతు బంధు రైతు భీమా లాంటి అనేక సంక్షేమ పథకాలు దేశంలో ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అనంతరం రైతులందిరికి సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవీ, తహసిల్దార్ బ్రహ్మయ్య, పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, రైతు బంధు మండల కన్వీనర్ కొమ్మిరిశెట్టి నరసింహులు, ఎంటీపీసీలు గిద్దె కర్ణాకర్, మోహన్‌బాబు, సర్పంచ్‌లు నాంసాని సత్యనారాయణ, సొక్కుల మోహన్‌రెడనఇడ, నాగారం మహేందర్, కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్‌నాయక్, యాట పోచమని పెంటయ్య, గుడిపాటి వాణిశ్రీ, అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఏవో దుర్గేశ్వరి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఏపీఎం యాదగిరి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## కోటి రూపాయలు తగ్గిన టెండర్ వేలం

### కమిషనరుకు నివేదిక పంపిన అధికారులు

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*

ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతూ భక్తుల కొంగు బంగారంగా నిలుస్తున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం వివిధ హక్కులకు నిర్వహించే టెండర్ కమ్ బహిరంగ వేలం పాటకు రోజురోజుకు పాటదారులు తగ్గడం , తక్కువ కొటేషన్‌తో టెండర్లు దాఖలు అవడం వరుసగా జరుతుంది. ఇప్పటికే మూడు సార్లు వాయిదా పడిన వేలంపాటను శనివారం స్వామి వారి మహామండపంలో నిర్వహించగా తలనీలాలు సేకరించే హక్కు కొరకు ఎనిమిది మంది టెండర్ దారులు పాల్గొని ఉదయ్ భాస్కర్ ఎంటర్‌ప్రైజెస్ కొలకలూరు వారు రూ.1,63,70,000/-లకు పాడగా ఇది గత సంవత్సరం వచ్చిన టెండర్ రూ.2,85,39,999/-ల కంన్నా చాలా తక్కువగా రావడంతో తదుపరి చర్య నిమిత్తం కమిషనరుకు నివేదిక పంపినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి నవీన్ తెలిపారు.ఇదిలా ఉండగా పాదరక్షలు భద్రపరుచుకును హక్కు, ఆవులకు పచ్చిగడ్డి విక్రయించడం, దేవాలయ భూముల కౌలు టెండర్లు సరైనపాటదారులు లేక వాయిదా పడినవి.శనివారం ఆలయ మహామండపంలో నిర్వహించిన వేలంపాటలో నల్లగొండ దేవాదాయ శాఖ పర్యవేక్షకులు ఎమ్.శ్రీనివాస్ మూర్తి,డివిన్ పరిశీలకులు ఎమ్.వెంకటలక్ష్మి, టెండర్ దారులు , దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవహారం తో నిరసన

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల ఉద్యోగాలను రెగ్యులరైజేషన్ కోరుతూ జరుగుతున్న ఆందోళనలో బాగంగా మహాత్మాగాంధి విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకులు శనివారం మానవహారం నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుజిసి నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు కలిగి ఉండి గత దశాబ్ద కాలం పైగా పని చేస్తున్న తమ సేవలను గుర్తించి జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులుగా రెగ్యులరైజేషన్ తరహాలో తమను కూడా రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తమ న్యాయసరమైన డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి చేరేలా చేయాలని ప్రతిరోజు వివిధ రూపాలలో తమ నిరసనలను వ్యక్తం చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో అధ్యాపకులు డా॥లక్ష్మల్ల మధు, డా॥కర్ర అమరేందర్, డా॥చారి, డా॥ చిలుకూరి రమేశ్,డా॥మధుసుధన్ రెడ్డి, డా॥ రామచంద్రుడు, డా॥ఆంజనేయులు, ఆదిరెడ్డి, డా॥జి.పండరయ్య, డా॥శ్రీధర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలు

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని రైతు వేదికలలో ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు.మండలంలోని యల్లారెడ్డిగూడెం రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ వేడుకలకు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఎడ్లబండిపై వచ్చి అందరికీ ఉత్సాహం కలిగించారు.రైతులు రాష్ట్ర భవిత ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు.ముందుగా జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను గురించి వివరించి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల అభ్యున్నతికి చేస్తున్న కృషిని వివరించారు.కార్యక్రమంలో వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి గౌడ్, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, చెర్వుగట్టు సర్పంచ్ మల్గ బాలకృష్ణ, మండల తహశిల్దార్ సైదులు, ఎనుగులదొరి సర్పంచ్ సతీష్, సింగిల్ విండో చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి, ఏఈఓ ,

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

గుర్రంపోడ్, జూన్ 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవ వేడుకలలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు, గంగిరెద్దులు, రైతులతో భారీ ఎత్తున ర్యాలీగా బయలుదేరి రైతు వేదిక చేరుకొని రైతులు సహపంక్తి భోజనాలు చేశారు. ముఖ్య అతిథిగా ఎంపిపి ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుంది. రైతు రాజు కావాలన్నది సిఎం కెసిఆర్ ఆకాంక్ష రైతుల సంక్షేమానికి దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు రైతులు అవస్థలు పడొద్దని ప్రభుత్వం ఊరూరా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసింది. రైతుబంధు, రైతుభీమా 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్ సరఫరా, విత్తనాలు, ఎరువులు పంపిణీ, మిషన్ కాకతీయ, ప్రాజెక్టుల నిర్మాణం, పంట కొనుగోళ్ళు లాంటి పథకాలు రైతులకు వరంగా మారాయి. గుంట భూమి ఉన్నా రైతు మొదలుకొని ఎకరాకు రూ. 5వేలు చొప్పున రెండు సీజన్‌లకు యేడాదికి రూ. 10వేల పంట పెట్టుబడి సాయాన్ని అన్నదాతకు అందిస్తున్నారు. ఇలాంటి నాయకుడు ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండడం మనందరి అదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, వైస్ ఎంపిపి వజ్జ రామేశ్వరిధనుంజయ, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి, సర్పంచులు బొమ్ముబాల మల్లయ్య, కామల్ల రేవతి నరసింహ, బాల్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పోలేని ముత్యాలు, దైద శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్‌నాయకులు మేకల వెంకట్‌రెడ్డి, తరి వెంకటయ్య, రైతు సంఘం అధ్యక్షులు తేలుకుంట్ల కురుమ రెడ్డి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు దాసరి యాదయ్య, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు బొంగరాల శ్రీను, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, టివైఎస్‌రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వెలుగు శంకర్, యువ నాయకులు శివర్ల శ్రీను, మేకల అమరేందర్‌రెడ్డి, సైదిరెడ్డి, మురళిచారి, గోవర్ధన్ చారి, మేడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కంఠమహేశ్వర దేవాలయానికి భూమి పూజ

పెన్‌పహాడ్, జూన్ 3, ప్రభాతవార్త: మండల పరిధిలోని నారాయణగూడెం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వర సురమాంబ దేవి వన యల్లమ్మ, వన మైసమ్మ దేవాలయానికి శనివారం భూమి పూజ శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు మాట్లాడుతూ గౌడ కులానికి రక్షకుడిగా కంఠమహేశ్వర స్వామి గుడిని నిర్మిస్తారని తాటి ఈత వనాన్ని కాపాడడం కొరకు వనమైసమ్మ వన ఎల్లమ్మ దేవతల విగ్రహాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కుల ఆరాధ దైవమైన దేవాలయములు నిర్మించుకున్నట్లయితే ప్రతి ఏటా ఉగాది రోజున దేవుని సన్నిధిలో కూర్చొని తాళ్లను వంచుకునే విధానము గౌడ్స్ కు ఆచారంగా ఉంటుందని తెలిపారు. కుటుంబాలు సంతోషంగా ఉండాలంటే ప్రతి ఏట పండుగ చేసుకోవడం జరుగు తుందని అన్నారు. యువకులు సహకారంతో సొసైటీ అధ్యక్షులు మండలి జాన్ పాషా, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండలి మల్లయ్య, సింగల్ విండో చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి, గ్రామ పెద్దలు నాతాల చిన్న వెంకట్‌రెడ్డి, మండల పిచ్చయ్య, కల్లు గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు పొడిసెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, మేస్త్రీ రమణయ్య, అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును అందజేసిన సంపత్

ఆలేరు, జూన్ 3, ప్రభాతవార్త: ఆలేరు మున్సిపల్ పరిధిలో జరుగుతున్న మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంటలు పురస్కరించుకొని శనివారం యాదాద్రి లైన్స్ జట్టు తరపున ఆడి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును వేణుకు ఎంపిక ఇవ్వడంతో అవార్డును బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు దయ్యాల సంపత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ పూల శ్రవణ్, మహేంద్ర యువసేన అధ్యక్షులు జూకంటి వెంకటేష్, దయ్యాల సంపత్, జి ఒకల భరత్, ఎండి మ హమూద్, ఎండి ఫయాజ్, పల్లె మహేష్, చింటూ, టోర్నమెంట్ నిర్వహిస్తున్న ఎంపర్స్ క్రీడాకారులు యువజన నాయకులు పాల్గొన్నారు.



# రైతులే దేశానికి వెన్నుముఖ

పెన్‌పహాడ్, జూన్ 3, రైతులే దేశానికి వెన్నుముఖని ఎంపీపీ నెమ్మాది బిక్షం అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపుడుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రైతు దినోత్సవంను మండలంలోని పెన్‌పహాడ్ రైతు వేదికతో పాటు అనాజిపురం, నాగులపాటి అన్నారం, దుపహాడ్, చీదేళ్ల రైతు వేదికల్లో ఘనంగా ర్యాలీలు నిర్వహించి రైతు దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధి కోసం రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, వ్యవసాయానికి సాగునీరు, వంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతన్నల అభివృద్ధికి పాటుపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాంపతి, తహసీల్దార్ శేషగిరిరావు, మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్, ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, పీఆర్ఏఈ గోపినాయక్, విత్తన దువ్రీకరణ అధికారి కిషోర్, డిప్యూటీ తాసిల్దార్ బి. పద్మ, ఆర్ఐలు స్వప్న, మట్టయ్య, ఏఈఓలు సంధ్య, మనోజ్, గోపి, సుష్మ, సీఈఓ సోమ్లానాయక్, నాయకులు తూముల ఇంద్రసేనారావు, నాగార్జున్, దండంపల్లి దేవేందర్, ఒగ్గు గోపి, ఆయా గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# బడిబాటను ప్రారంభించిన ఎంపీపీ

పెన్‌పహాడ్, జూన్ 3, ప్రభాతవార్త:



విద్యాశాఖ ఆదేశానుసారం 2023/24 విద్యా సంవత్సరానికి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో శనివారం ఎంపీపీ నెమ్మాది బిక్షం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ శనివారం నుండి ఈ నెల 9 వరకు కొత్తగా పాఠశాలల్లో చేరే విద్యార్థుల నమోదు కార్యక్రమం ఉంటుందని 12వ తేదీ నుండి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున ఆరోజు నుండి 17 వరకు రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్, సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు సుశీల, వివిధ పాఠశాలల ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సీఆర్పీలు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఉత్సవాలు, పాల్గొన్న శంకర్‌గౌడ్

ఆలేరు, జూన్ 3, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్ శనివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ అరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, సీనియర్ నాయకులు మామిడాల నర్సింహులు, మహిళా మోర్చా నాయకురాలు కుమ్మరిండ్ల లక్ష్మీ, నాయకులు తెరాల శంకర్, మిట్టపల్లి సతీష్, వాసం కిషోర్, గడ్డం సందీప్‌గౌడ్, చొప్పరి శేఖర్, కుమ్మరిగండ్ల నరేందర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# బడిబాటను ప్రారంభించిన ఎంపీపీ

పెన్‌పహాడ్, జూన్ 3, ప్రభాతవార్త:



విద్యాశాఖ ఆదేశానుసారం 2023/24 విద్యా సంవత్సరానికి ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండల కేంద్రంలో శనివారం ఎంపీపీ నెమ్మాది బిక్షం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి మాట్లాడుతూ శనివారం నుండి ఈ నెల 9 వరకు కొత్తగా పాఠశాలల్లో చేరే విద్యార్థుల నమోదు కార్యక్రమం ఉంటుందని 12వ తేదీ నుండి పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్నందున ఆరోజు నుండి 17 వరకు రోజువారి కార్యక్రమాలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరేందర్, సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు సుశీల, వివిధ పాఠశాలల ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు విద్యార్థులు సీఆర్పీలు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతుదినోత్సవ వేడుకలు

చండూరు.3జూన్,(ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం తెలంగాణ రైతు దినోత్సవం చండూరు మండలంలోని అన్ని వేదికలలో ఘనంగా నిర్వహించారు.పుల్లెంల పరిధి రైతువేదికలో జరిగిన తెలంగాణ రైతు దినోత్సవం సందర్భంగా హాజరయ్యి రైతులని ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో జరిగిన రైతుల కష్టాలని వివరించి,అలాగే ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలో రైతును రాజుగా చూడదంకోసం అనేక పథకాలు రైతుభీమా, రైతుబంధు,ఉచిత 24గంటల కరెంటు తదితర పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పి సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, పుల్లెంల సర్పంచ్ సంధ్యారాణి, ఎంపిపి పల్లె కళ్యాణిరవి, కర్నాటి వెంకటేశం,జిల్లా ప్రాదేశిక సభ్యులు నాగమణి, ఎమ్మార్వో గట్టుప్పల ,ఎంపిడివో యాకూబ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి పి.మల్లేష్, ఏఈవో నల్ల లింగయ్య యాదవ్, రైతు బంధుసమితి



కన్వీనర్లు గోపిడి వెంకటరెడ్డి, గోన హరినాథరావు, రైతుబంధు కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి,రైతులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రైతు బంధు రైతుభీమా ఇస్తున్నఏకైక రాష్ట్రం తెలంగాణ

చందంపేట,3జూన్, (ప్రభాతవార్త):

దేశంలో రైతు బంధు రైతుభీమా ఇస్తున్నఏకైక రాష్ట్రం తెలంగాణ అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం చందంపేట మండల కేంద్రంలో రైతు వేదికల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలలో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుల బాధలు తెలిసిన నాయకుడు కెసిఆర్అని, నాటి బీటలు బారిన తెలంగాణను పచ్చని పసిడి తెలంగాణగా మార్చిన మహనీయుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు.రైతుల ఆత్మగౌరవం కోసం,రైతుల సమస్యలు మాట్లాడుకోవడానికి రైతువేదికల నిర్మాణం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం నేడు దేశానికే అన్నపూర్ణగా మారిందని, రాళ్లవానపడి నష్టపోయిన పంటలకు ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి నష్ట పరిహారం ఇవ్వలేదని, కేవలం మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ మాత్రమే రైతులకు భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేస్తానన్నారని తెలిపారు. నియోజకవర్గాన్ని సస్యశామలం చేయడంకోసం 5 లిఫ్టుల ద్వారా32వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరిగిందని, లిఫ్టుల ద్వారా ప్రతి ఎకరాకు సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. సాగు,తాగు నీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రాజెక్టులతో రాష్ట్రానికి సాగునీరు కష్టాలు దూర మవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, స్థానిక సర్పంచ్‌లె గోసుల కవిత అనంతగిరి, లోక్యానాయక్, అలివేలు రామకృష్ణ, మంగమ్మ రమేష్, అర్జున్ సింగ్, ఏడిఏ వీరప్ప, ఎంపిడివో రాములు నాయక్,వీరరెడ్డి, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# రైతు భీమా ,రైతుబంధు దేశానికే ఆదర్శం

చింతపల్లి.3జూన్,(ప్రభాతవార్త):

రైతు భీమా ,రైతుబంధు దేశానికే ఆదర్శం అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు,చింతపల్లి, మల్లారెడ్డిపల్లి, నెల్వలపల్లి,వింజమూరు, మదనాపురం గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం తెలంగాణ రైతుదినోత్సవాన్ని అంగరంగవైభవంగా రైతువేదికలను ఆకర్షణీయంగా అలంకరించి ఎడ్లబండ్లతో , ట్రాక్టర్లతో ర్యాలి నిర్వహించి,రైతులతో కలిసి అధికారులు ,ప్రజా ప్రతినిధులు సహపంక్తి భోజనాలు చేశారు. రైతులకు రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనిరైతు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు.ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు,ప్రాజెక్టులు ప్రపంచదేశాలు ఆశ్చర్య పోయేలా అమలవుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో చింతపల్లి మండల బిఆర్ఎస్



పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి ,ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, కుర్మేడు సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్,ఎంపిటిసిలు ఎల్లంకి వరలక్ష్మి అశోక్, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, పిఏసిఎస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, సర్పంచులు కేశగోని రవీందర్, కేతావత్ బంగారి జగన్ నాయక్, మైనార్టీ అధ్యక్షుడు చాంద్‌పాషా, బిఆర్ఎస్ నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, కుంభం శ్రీశైలం,సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య, నక్కమోని పరమేష్ యాదవ్, చికొండ పెద్దిరాజు,వెంకటేష్, శివర్ల పర్వతాలు, వరికుప్పల కృష్ణ, ఏఇ రామలింగేశ్వరావు, ఏఈవోలు ,రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం

## - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాధం సంపత్‌కుమార్

తిరుమలగిరి సాగర్, జూన్ 03, (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాధం సంపత్‌కుమార్ అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండలంలోని నెల్లికల్ క్లస్టర్‌లో రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గత పాలకుల ఏలుబడిలో నిర్లక్ష్యానికి గురైన రైతాంగ వ్యవసాయ అనుబంధ రంగాలు తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్దకాలంగా అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగి నేటికి రైతు రాజ్యంగా తెలంగాణ అవిర్భవించిందన్నారు. వ్యవసాయ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఈవో ధనావత్ జ్యోతి, ఏపీవో శ్రీరామ్, ఎంపీవో కొండల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వర్‌రావు, జనార్ధన్, శాంతి, సతీష్, మండల పార్టీ అధ్యక్షులు పిడిగం



నాగయ్య, ఏఐబీఎస్ఎస్ అధ్యక్షులు కేతావత్ భిక్క్యానాయక్, పోతుగంటి తిరుమల్, జనార్దన్‌రెడ్డి, మేకపోతుల కార్తీక్‌గౌడ్, సుజాత పాండునాయక్, పగడాల పెద్దిరాజు, జటావత్ రమేష్‌నాయక్, పమ్మి వెంకట్రామరెడ్డి, స్వామినాయక్, జటావత్ దేవుడు, రమావత్ రవి, పాండునాయక్, విరబోయిన మల్లికార్జున్, మునినాయక్, శంకర్‌నాయక్, చందర్, సీతనాయక్, కృష్ణ, నరసింహా, నాగరాజు, రతన్, సత్తయ్య, పంతులునాయక్, శ్రీను, బుర్రి శ్రీను, హాతీరాం, విక్కన్‌నాయక్, మైసయ్య, హేమనాయక్ తదితరులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



తిరుమలగిరి సాగర్, జూన్ 03, ప్రభాతవార్త: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో రైతు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమంలో భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని చెప్పడానికి గర్వపడుతున్నామన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో రైతు బంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్ ఇచ్చే ఏకైక తెలంగాణ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, మండల రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ శాగం రాఘవరెడ్డి, స్థానిక సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, తహసీల్దార్ పాండునాయక్, అగ్రికల్చర్ ఆఫీసర్ జానకి రాములు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి యం. నాగరాజు పర్యవేక్షణలో జాతీయ లోక్ అదాలత్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

జాతీయ న్యాయసేవాధికార సంస్థ (ఎన్ఏఎల్ఎస్ఏ) మరియు రాష్ట్ర న్యాయ సేవాధికారసంస్థ (టిఎస్ఎల్ఎస్ఏ) వారి ఆదేశాల మేరకు ఈ నెల 10వ తేది (రెండవ శనివారం ) అనగా 10.06.2023న నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు మరియు ప్రధాన జిల్లా న్యాయమూర్తి యం. నాగరాజు పర్యవేక్షణలో జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామని సంస్థ కార్యదర్శి బి.దీప్తి తెలుపుతూ ఈ లోక్ అదాలత్‌లలో సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు మోటారు, వాహన ప్రమాద కేసులు బ్యాంకు రికవరీ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూ వివాదాలు, వినియోగదారులు కేసులు మరియు ఇతర సివిల్ దావాలు పరిష్కరించుకోవచ్చని, ఇట్టి అవకాశాన్ని కక్షిదారులందరూ వినియోగించుకొని సమన్యాయం, సత్వర న్యాయాన్ని పొంది తమ సమయాన్ని ఆదా చేసుకోవలసిందిగా ఇప్పటికే దాదాపుగా 3932 కేసులను రాజీపడదగినవిగా గుర్తించబడినట్లు మరియు ఈ జాతీయ లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, ఇన్సూరెన్స్ అధికారులు, రెవిన్యూ అధికారులు, పోలీస్ అధికారులు మరియు బ్యాంక్ అధికారులు తమ వంతు సహకారాన్ని అందిస్తారని మరియు దీని వలన ఇరుపక్షాలు సామరస్య వాతావరణములో అప్పీలుకు తావులేని తీర్పు మరియు కోర్టుఫీజు వాపసు కూడా పొందుతారని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బీర్ల ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు యాస రవి, ఎన్ఎస్‌యూఐ నాయకులు యాస సుభాష్‌ల నాన్నమ్మ యాస ముత్తమ్మ మృతిచెందగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబసభ్యులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మీరెడ్డి, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్‌ల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, వార్డు సభ్యులు యాస విజయవెంకటరెడ్డి, గడ్డం సత్యనారాయణ, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతరబోయిన భాస్కర్, చెరుకు శ్రీను, పాశం అనంతరెడ్డి, కట్టెకోల అబ్బసాయిలు, కమిటికారి వెంకటేశ్వర్లు, వెల్మకన్న స్వామి, గుండెగోని కిరణ్, లోడి మహేష్, దిగోజు భరత్, యలగందుల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గాన్ని సస్యశామలం చేయడమే లక్ష్యం

**దేవరకొండ,3జూన్,(ప్రభాతవార్త:**

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతుదినోత్సవం సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుండి కొండమల్లేపల్లి రైతు వేదికవరకు భారీ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ర్యాలి నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సారధ్యంలో వందల కోట్ల నిధులతో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయాన్నారు. నియోజకవర్గంలోని రైతాంగం కోసం అహర్నిషలు కష్టపడుతున్నానని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యం అని ,సాగు, తాగునీరుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. నియోజకవర్గంలోని సింగరాజులపల్లి గొట్టిముక్కల ప్రాజెక్టు పనులు 90శాతం పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఎక్కడా లేనివిదంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, అదనపు కలెక్టర్ బాస్కర్ రావు, ఆర్డీవో గోపిరాం, డిఎస్పీ నాగేశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టివిఎన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను, ఏడిఏ వీరప్ప, ఎంపిడివో శర్మ, స్థానిక



సర్పంచ్ మునికుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,పొన్నబోయిన సైదులు, ముడవతి జయప్రకాష్ నారాయణ, మహ్మద్ రైస్, వాడిత్య డిప్ల,రేపని ఇద్దయ్య, కావటి అంజి, పాత్లవత్ దాస్రు, పాత్లవత్ లక్ష్మణ్, మాచర్ల అంజయ్య, సర్వనాయక్, హరికృష్ణ, వగ్యనాయక్,నర్సింహ, కళ్యాణ్, సిత్యనాయక్, అధికారులు , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయికి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

మండలంలోని కోటమర్తి గ్రామంలో నాభిశిల బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన మహోత్సవంలో తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీరాం నగర్‌లో ఏర్పాటు చేసిన బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంనతరం శివాలయంలో గరుడ స్థంభం ప్రతిష్టాపనలో పాల్గొని పూజలు నిర్వహించారు. రాజకీయాలకతీతంగా గ్రామస్తులు ఐకమత్యంగా శాంతియుత వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలని





అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పిటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, పిఎసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ నాథ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్, చిర్రగూడూరు సర్పంచ్ పరమేష్ గౌడ్, బొడ్రాయి కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఘనంగా రైతు వేదిక

**కేతేపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:**



భీమారం గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భీమారం గ్రామంలో రైతు దినోత్సవం రైతు వేదికలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్యసభ యంపి బడుగుల లింగయ్య యాదవ్ పాల్గొన్నారు. ముందుగా భీమారం గ్రామ నడిబొడ్డు నుండి ఒక ఊరేగింపుగా కోలాటాలతో రైతు వేదిక వరకు రైతులు రావటం జరిగింది. తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి వ్యవసాయ శాఖలో వచ్చిన మార్పుల గురించి వ్యవసాయ అధికారులు తెలియజేయటం జరిగింది. రైతుబంధు, రైతుభీమా తదితర పథకాల ద్వారా రైతులు పొందిన ప్రయోజనాలు వివరించటం జరిగింది. ఎంపి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం, ఏఈఓ ఉమేష్, జిఆర్‌బిఎస్ భీమారం మరియు కొప్పోలు సర్పంచిలు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**నకిరేకల్, జూన్ 3, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ మండలంలోని చందుపట్ల నకిరేకల్ పాలెం ఆవాస గ్రామమైన టేకులగూడెం క్లస్టర్ రైతు వేదిక భవనాలను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమాల్లో మహిళలు బోనాలు రైతులు ఎడ్లబండ్లు ట్రాక్టర్లతో భారీ ర్యాలీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు ఘన స్వాగతం పలికారు. క్లస్టర్ రైతులు ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వినయ్‌కృష్ణారెడ్డి ఫిష్ అండ్ గో కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, జెడ్పిటిసి మాద దనలక్ష్మినగేష్‌గౌడ్, ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, ఎమ్మార్వో ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ సెక్రటరీ శ్రీనాథ్ నాయుడు రాజు, పిఏసిఎస్ చైర్మన్ మల్‌రెడ్డి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ మురారిశెట్టి, ఉమారాణికృష్ణమూర్తి నకిరేకల్ మండల అధ్యక్షులు నవీన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏం అభివృద్ధి సాధించారని దశాబ్ది ఉత్సవాలు
## అబద్దాలతో పాలన సాగిస్తున్న సిఎం కేసిఆర్

**నకిరేకల్, జూన్ 3, ప్రభాతవార్త:**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటి నుంచి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ ప్రజలకు అనేక అబద్దాలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటు నయంతృత్వ పోకడలతో పరిపాలన సాగిస్తున్నారని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి ప్రియదర్శిని మేడి అన్నారు. శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో నల్ల బ్యాడ్జిలు పెట్టుకొని నల్ల బెలూన్స్ ఎగరవేసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేసిఆర్ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన యోదుల కుటుంబాలను ముఖ్యమంత్రి కేసిఆర్ మర్చిపోయారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పోరాటాలు చేసి పోలీసు కేసుల పాలైన తెలంగాణ ఉద్యమకారులకు వెంటనే ఫించన్ మంజూరు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రియదర్శిని మేడి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, రామన్నపేట మండల అధ్యక్షులు మేడి సంతోష్, నార్కట్‌పల్లి మండల అధ్యక్షులు చెరుకుపల్లి శాంతికుమార్, చిట్యాల మండల అధ్యక్షలు గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ కళ్ళు సుగుణమ్మ ప్రథమ వర్ధంతి జయప్రదం చేయండి

**నకిరేకల్, జూన్ 3, ప్రభాతవార్త:**




సిపిఐ ఎం నాయకురాలు మరియు మహిళా సంఘం నాయకురాలు కామెడి కళ్ళు సుగుణమ్మ ప్రథమ వర్ధింతి తేది: 05.06.2023 సోమవారం రోజున స్థానిక మెయిన్ సెంటర్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వారి కుటంబ సభ్యుల సహకారంతో నిర్వహించడం జరుగుతుంది. కామ్రెడ్ కళ్ళు సుగుణమ్మ తన జీవితం సిపిఎం పార్టీ ఉద్యమాలల్లో చురుకుగా పాల్గొంటూ ఈ ప్రాంత ప్రజలు సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసేవారు. మహిళల హక్కుల సాధన కోసం వారి సమస్యల పరిష్కార సాధనకోసం నిరంతరం పాటుపడేవారు. ఆమె పార్టీ నాయకురాలు నకిరేకల్ ఎంపటిసిగా ఇంచార్జి ఎంపిపిగా అనేక అభివృద్ధి సంక్షేమానికి కృషి చేశారు. అలాంటి ప్రజా ఉద్యమ నాయకురాలు వర్ధంతికి సిపిఎం నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల నాయకులు ఆమె సహచరులు అందరూ పాల్గొనవలసిందిగా ఆహ్వానించుచున్నాము.

## ఈనెల 9న నకిరేకల్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం

**నకిరేకల్, జూన్ 3, ప్రభాతవార్త:**



తెలంగాణ సంక్షేమ సంబురాల్లో బాగంగా నకిరేకల్ మిని స్టేడియంలో గొర్రెల పంపిణీ మంత్రులు చేపట్టనున్నారు. ముఖ్య అతిధిగా మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు హాజరుకానున్నారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, షీప్ అండ్ గోట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు, జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, వెటర్నరీ డైరక్టర్ రామచందర్, మంత్రి తలసాని ఓసిఎస్‌డి కల్యాణ్‌కుమార్‌లు ఏర్పాట్లను పరిశీలించారు.

## మృతురాలి కుటుంబానికి బీర్ల ఆర్థిక సహాయం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ నాయకులు యాస రవి, ఎన్ఎస్‌యూఐ నాయకులు యాస సుభాష్‌ల నాన్నమ్మ యాస ముత్తమ్మ మృతచెందగా ఆమె మృతదేహానికి పూలమాల వేసి శ్రద్ధంజలి ఘటించి, కుటుంబసభ్యులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య సహకారంతో రూ.5వేలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మీరెడ్డి, స్థానిక సర్పంచ్ జెన్నాయికోడె నగేష్‌ల చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, వార్డు సభ్యులు యాస విజయవెంకట్‌రెడ్డి, గడ్డం



సత్యనారాయణ, ఎద్దు వెంకటేశ్వర్లు, దొంతరబోయిన భాస్కర్, చెరుకు శ్రీను, పాశం అనంతరెడ్డి, కట్టేకోల అబ్బసాయిలు, కమిటికారి వెంకటేశ్వర్లు, వెల్మెకన్య స్వామి, గుండేగాని కిరణ్, లోడి మహేష్, దిగోజు భరత్, యలగందుల పవన్, తదితరులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా రైతు దినోత్సవం వేడుకలు

**మోత్కూరు, ప్రభాతవార్త :**

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అనాజిపురం, పాటిమట్ల, దత్తప్పగూడెం రైతు వేదికలలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్లస్టర్‌లోని రైతులు డప్పు చప్పుళ్ళు కోలాటాలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్‌లతో ర్యాలీగా కోలాహాలంగా రైతు వేదికలకు విచ్చేశారు. జాతీయ గీతాలాపణతో ప్రారంభం చేసి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు క్లస్టర్‌ల ప్రగతిని నివేదికను రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా వ్యవసాయ శాఖ నుండి అమలు చేయుచున్న పథకాలు గురించి వివరించి రైతు బంధు, రైతు భీమా పథకాల లబ్ధిదారులచే మాట్లాడించడం జరిగిందని, తదుపరి నూతన సాగు విధానాలు అయినా వెదజల్లే పద్దతులు వరిసాగు, దఫాల వారీగా ఎరువు వాడకం, పచ్చిరొట్టె ఎరువులు వాడకం, భాస్వరం కరిగించే బ్యాక్టీరియా మరియు ట్రైకోడెర్మా వీరిడి గురించి క్షుణ్ణంగా వివరించి వాటి వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను గతంలో సాగుచేసిన రైతులతో మాట్లాడించడం జరిగింది. తదుపరి క్లసర్ పరిధిలోని రైతులతో సహపంక్తి భోజనాలతో ఈ కార్యక్రమం ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ యాకూబ్‌రెడ్డి, ఎంపీపీ రచ్చ లక్ష్మీకల్పన, కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, జడ్పీటీసీ శారద సంతోష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి కో.ఆర్డినేటర్ సోమల్లు



సర్పంచ్‌లు, మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులు, మండల ప్రత్యేక అధికారి యాదయ్య, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏఎంసీ సెక్రటరి, ఏపీవో, ఏపీఎం, వ్యవసాయ విస్తకరణ అధికారులు, కార్యదర్శులు, గ్రామ కో.ఆర్డినేటర్‌లు, పీఏసీఎస్ సీఈవో, డైరెక్టర్, మహిళా సంఘ సభ్యులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాలలో సందర్భంగా నేడు మండల కేంద్రంతో పాటు పల్లెపహాడ్, కప్రాయిపల్లి, కూరెళ్ళ, పల్లెర్ల రైతు వేదికల్లో తెలంగాణ రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన నాటి నుండి రైతులకు జరిగిన అనేక ప్రయోజనాలను పథకాలను, అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతులకు సహబంతి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తండా మంగమ్మశ్రీశైలం, జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ జే.నగేష్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి, ఎంపీడీవో బీ.యాదగిరి, రైతు సమన్వయ సమితి జిల్లా డైరెక్టర్‌లు బీసు ధనలక్ష్మి, గోరె భిక్షపతి, మండల కన్వీనర్ యాసా ఇంద్రారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎన్.శిల్ప, ఏఈవో మనీషా, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, నాతిరాజు, నాతి స్వామి, కూరెళ్లలో సర్పంచ్ బాషబోయిన ఉప్పలయ్య,




పల్లెర్లలో సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి, పల్లెపహాడ్‌లో సుబూరి వెంకటేశం, కొప్పురాయిపల్లి సామవరలక్ష్మి, శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## దేశానికి వెన్నుముక రైతు రైతును రాజును చేయడమే కేసిఆర్ లక్ష్యం

**గుండాల, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా మండలంలోని వెల్మజాల, సీతారాంపురం, పెద్దపాడిశాల, వస్తాకొండూరు, బ్రాహ్మణపల్లి, గుండాల గ్రామాల్లో రైతు వేదికలలో జరిగిన రైతు దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ మాట్లాడుతూ .. దేశానికి అన్నం పెట్టే రైతులను రాజు చేయడం కోసమే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఏకైక వ్యక్తి కేసిఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన అనంతరం నీళ్ళు, నియామకాలతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం కేసిఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో.ఆప్షన్ సభ్యులు ఎం.డీ.ఖలీల్, రైతు కో.ఆర్డినేటర్ గడ్డమీద పండరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దార సైదులు, మండల ప్రత్యేక అధికారి వెంకటరమణ, ఎంపీడీవో జీ.శ్రీనివాస్, వ్యవసాయ అధికారి లావణ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పీ.యాదలక్ష్మీ, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, పందుల రేఖ, జక్కుల భిక్షమయ్య, సంగి బాలకృష్ణ, బండారి సంధ్యారాణి, పాల అబ్బులు, ఆర్.ఐ వెంకటేశ్వర్లు, మార్కెట్ డైరెక్టర్ వంగూరు మల్లేశం, ఏఈవో క్రాంతి, ఆకాంక్ష, రామ్‌సింగ్, సింగిల్ విండో డైరెక్టర్‌లు సంఫీు, బాలకొమురయ్య, బండార శ్రీనివాస్, జంపాల కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు మొహ్మద్ మున్నావర్, రామునాయక్, ధనంజయ, రమేష్, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.



## ఎల్‌వోసీ చెక్కును అందజేసిన ప్రభుత్వ విఫ్ సునీత

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఆత్మకూరు(ఎం) పట్టణానికి చెందిన మొదటి వార్డు సభ్యులుకోరే మల్లేష్ అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతమహందర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.1,50వేలు ఎల్‌వోసీను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ దశావతారం

### -సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి

**మోత్కూరు, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మోత్కూరు మండలం దత్తప్పగూడెం గ్రామరైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవం వేడుకల్లో ముఖ్యఅతిథిగా సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం సామూహిక సహపంక్తి భోజన కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ దశావతారం ఎత్తి కాళేశ్వరం ప్రాజెక్టు, గొలుసుకట్టు చెరువులు ద్వారా రైతులకు నీళ్ళు, ఉచిత విద్యుత్, విత్తనాలు, ఎరువులు, క్రాప్ బంధు, రైతు భీమా ఇలా అన్ని రకాల సహాయం చేస్తున్న శ్రీవిష్ణువు అని కొనియాడారు. తరువాత కేంద్ర ప్రభుత్వం చూడబోయేది కేసిఆర్ 11వ అవతారం అయిన కల్కి అవతారమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎలుగు శోభసోమయ్య, ఎంపీటీసీ ఆకవరం లక్ష్మణాచారి, పొడిచేడు సర్పంచ్ పెలపూడి మధు, రైతు బంధు సమితి గ్రామ అధ్యక్షులు ఎలుగు సత్తయ్య, సింగిరెడ్డి నరసింహారెడ్డి, పాక్స్ ఎండీవో మనోహర్‌రెడ్డి, ఏఈవో సైదులు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా భవానీ మాత కళ్యాణోత్సవం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో వేంచేసి ఉన్న గంగా భవానీ మాత కళ్యాణోత్సవం భక్తులకు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం అమ్మవారికి అభిషేకం, మహా పూర్ణాహుతి నిర్వహించిన అమ్మవారికి కళ్యాణోత్సవం నిర్వంచారు. సాయంత్రం బోనాలు సమర్పించారు. పూజా కార్యక్రమాలు ఎం.ప్రదీప్‌శర్మ, సంతోష్ శర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయ చైర్మన్ వంగాల వెంకటేష్, మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు దీటి బాల నర్సయ్య, గంగపుత్ర సంఘం అధ్యక్షుడు దీటి బాలపెద్దలతో పాటు, వంగాల సత్యనారాయణ, కాసోజు శంకరమ్మ, కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# టెలిలా పథకం ద్వారా ఉచిత న్యాయ సలహాలు

సూర్యాపేట టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త)

టెలిలా పథకం ద్వారా ఉచిత న్యాయ సలహాలు పొందేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు సీఎస్‌సీ ఈ గవర్నెన్స్ జిల్లా అసిస్టెంట్ మేనేజర్ చీమ శ్రీచరణ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ న్యాయపరమైన సలహాల కోసం టెలిలా పథకాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ వారు కామన్ సర్వీస్ సెంటర్‌ల ద్వారా ప్రారంభించారని ఆయన తెలిపారు. వరకట్న వేధింపులు, భార్యాభర్తల గొడవలు, గృహ హింస సమస్యలు, గర్భిణిగా ఉన్నప్పుడు ప్రయోజనాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, మహిళలపై లైంగిక వేధింపులు తదితర విషయాల్లో కామన్ సర్వీస్ సెంటర్‌లలో లాయర్‌లను సంప్రదించి ఉచితంగా న్యాయ సలహాలను పొందవచ్చని ఆయన తెలిపారు. అపాయింట్‌మెంట్ ఇచ్చిన సమయానికి న్యాయవాదే స్వయంగా ధరఖాస్తుదారుడికి ఫోన్ చేసి మాట్లాడతారన్నారు. జిల్లాలో 500లకు పైగా ఉన్న అన్ని కామన్ సర్వీస్ సెంటర్‌లలో ఈ సర్వీస్‌ను పొందవచ్చని ఆయన తెలిపారు. సమస్యకు తగిన న్యాయ సలహాలు, సూచనలు ఈ విధానం ద్వారా పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# రైతు సంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యం

సూర్యాపేట టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త)

రైతు సంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యమని ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియుద్దీన్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా కొత్త మార్కెట్ యార్డు నందు శనివారం రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ వార్డు కౌన్సిలర్ భరత్ మహాజన్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ - నామ్ ద్వారా అద్భుత ఫలితాలు సాధిస్తున్నామన్నారు. రైతు సంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యమన్నారు. మార్కెటింగ్ పరిధిలో 24 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 9 గోదాములు ఉన్నాయన్నారు. 58427 మంది రైతుల నుండి 13.6 లక్షల క్వింటాళ్ల ధాన్యం వ్యాపారులకు విక్రయించి రైతులకు రూ. 252.29 కోట్లు అందించామన్నారు. అలాగే పత్తి విక్రయాల ద్వారా రైతులకు రూ. 50 లక్షలు వ్యాపారుల ద్వారా అందించామన్నారు. మార్కెట్‌లో విక్రయించే రైతులకు బయటి కంటే ఎక్కువ రేటు లభిస్తుందన్నారు. అందుకే వ్యవసాయ ఉత్పత్తులు విక్రయించడంలో సూర్యాపేటతో పాటు ఇతర జిల్లాల నుండి అదే విధంగా పక్క రాష్ట్రాల నుండి రైతులు ధాన్యం, మొక్కజొన్నలు తెచ్చి విక్రయిస్తున్నారన్నారు. అనంతరం రైతులను ఘనంగా సన్మానించి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో కమీషన్ అసోసియేషన్ అధ్యక్షుడు టివి సాగర్, కార్యదర్శి స్వర్ణసింగ్, ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పర్వతాలు, గోపాలరావు, సీతయ్య, వెంకన , అరునిమా, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థుల పక్షపాతి సీఎం కెసిఆర్

సూర్యాపేట టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త)

ప్రైవేట్ బదులు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 9వ వార్డులో అంబేద్కర్ కాలనీ ఓల్డ్ ఫైర్ స్టేషన్ యుపిఎస్ పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సారధ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్య అందించుట కోసం మన బస్తీ - మన బడి కార్యక్రమంలో మౌళిక వసతుల నిమిత్తం నిధులను కేటాయించి విద్యార్థులకు అనుకూలంగా ఉండే పాఠశాలలను అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధంగా ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియంను తీసుకువచ్చి విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ కరపత్రాలతో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ధైర్యాన్ని మందుగా మార్చి క్యాన్సర్‌ను జయించాలి: మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, జూన్ 3 (ప్రభాతవార్త)

మానసిక రోగానికి మందు లేదన్నది లోకోక్తి. అటువంటి క్యాన్సర్ బారిన పడిన బాధితురాలు భవిష్యత్‌లో ఏమి జరగనుందన్నది కళ్ల ఎదుటే సాక్షాత్కారిస్తున్నప్పుడు ఆ బాధను ఓదార్చడం ఏ ఒక్కరి తరం కాదని, ధైర్యాన్ని మందుగా మార్చి క్యాన్సర్‌ను జయించాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. చివ్వెంల మండలం జగన్ తండాకు చెందిన ధారావత్ వాంప్లా - భూభా దంపతుల కుమార్తె స్వాతి క్యాన్సర్ బారిన పడిన విషయాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ద్వారా తెలుసుకున్న మంత్రి ఆమెను తన క్యాంపు కార్యాలయానికి పిలిపించారు. ఆమె మనస్సులో భావాలను అర్థం చేసుకుని ఆమెను ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఆమెకు మంత్రి జగదీష్‌రెడ్డితో కలిసి భోజనం చేయాలని, ఒక్క రోజైనా పోలీస్ ఆఫీసర్ అవ్వాలన్న కోరికలను మంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి జగదీష్‌రెడ్డి బాధితురాలి కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం చేశారు. వెంటనే ఎస్పీ రాజేంద్రప్రసాద్‌కు ఫోన్ చేసి విషయాన్ని వివరించి ఆ పద్ధతిలో స్వాతి మనసులో ఆశను తీర్చాలని ఆదేశించారు.



## ఘనంగా రైతు దినోత్సవం

మోతె, జూన్ 3, (ప్రభాతవార్త):



తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లను అలకరించి గ్రామంలో డప్పు చప్పులతో ఊరేగుతూ రైతు వేదికల వద్ద చేరుకున్నారు. అధికారులు ప్రజాప్రతినిదులు ప్రసంగించారు. అక్కడికి వచ్చిన రైతులకు అధికారులు భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి తిరుపతయ్య, ఎంపీపీ ఆశా, తాసిల్దార్ యాదగిరి, ఎంపీడీఓ వెంకటాచారి, ఏఓ అరుణ, రైతు సమన్వయ అధ్యక్షులు ఎం గురువారెడ్డి, బారాస మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, ఏలూరు వెంకటేశ్వరరావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వ్యవసాయ విస్తరణ అధికారులు, కార్యదర్శులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధరఖాస్తుల గడువు పొడిగింపు

సూర్యాపేట రూరల్, జూన్ 3 (ప్రభాతవార్త)

2023-24 విద్యా సంవత్సరానికి కార్పోరేట్ కళాశాలల యందు ప్రవేశం పొందుటకు మార్చి 2023లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ధరఖాస్తు చేసుకునేందుకు గడవును పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, పిహెచ్‌సి, మైనార్టీ విద్యార్థులు ఈ నెల 11వ తేదీలోగా సంబంధిత వెబ్‌సైట్‌లో సంబంధిత ధృవపత్రాలతో ధరఖాస్తులు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ అవకాశం మార్చి 2023లో పదవ తరగతి ఉత్తీర్ణులై జిపిఎ 7 నుండి ఆపైన సాధించిన విద్యార్థులకు మాత్రమేనన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు

## రైతుల అభ్యున్నతికి ప్రాధాన్యత

ప్రభాతవార్త, సూర్యాపేట




జిల్లాలో రైతుల అభ్యున్నతికి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. శనివారం రైతు దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని బాలెంల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో వరి సాగు గణనీయంగా పెరిగిందన్నారు. ఆయిల్‌ఫామ్ పంటలపై రైతులు దృష్టిసారించాలన్నారు. యువ రైతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య దాతృత్వం

ఆత్మకూరు(ఎం), (ప్రభాతవార్త ):



బీర్ల ఐలయ్య ఫౌండేషన్ ద్వారా శనివారం దుప్పల్లి గ్రామంలో నాయిబ్రాహ్మణ సభ్యులకు కిట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల గ్రామంలో మరణించిన గాదె పాపమ్మ కుటుంబానికి 50కిలోల బియ్యం, రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా వుయ్యాల లక్ష్మమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యం, రాజబోయిన సామ్మక్కమ్మ కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుప్పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బీసు వెంకటయ్య, సర్పంచ్ గాధగోని శోభా వెంకటయ్య, మాజీ సర్పంచ్ బండెల స్వామిదాసు, యూత్ ప్రెసిడెంట్ పల్సం స్వామి, విద్యాకమిటీ చైర్మన్ సండ్ల శ్రీను, మాజీ ఉపసర్పంచ్ బొమ్మగాని మంగమ్మ, మారయ్య, వార్డుమెంబర్ ఎర్ర నర్సింహా, గ్రామకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశానికి అన్నం పెట్టే ఏకైక రాష్ట్రం తెలంగాణ

*వలిగొండ ప్రభాతవార్త:*

భారత దేశానికి అన్నంపెట్టె ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని పీఏసీఎస్ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని 10 రైతు వేదికల్లో రైతు దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వలిగొండ రైతు వేదిక కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్, రేడ్లరేపాక రైతు వేదిక మండల రైతు కోఆర్డినేటర్ మమత నరేందర్‌రెడ్డి, ఆరూర్ రైతు వేదికలో ఎంపీడీఓ లేంకల గీతారెడ్డి, గోకారంలో తహసిల్దార్ గణేష్ నాయక్‌ల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర దేశానికే విత్తన కర్మాగారం కావాలని, అందుకు ప్రభుత్వం చేస్తున్న కృషికి రైతులు సహకరించాలని సూచించారు. వలిగొండ రైతు వేదికలో జరిగిన సమావేశంలో పీఏసీఎస్‌ను రైతులు ప్రశ్నల వర్షం కురిపించడంతో ఆయన రైతులకు దండం పెట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేస్తున్నారు అని, మాయ మాటలు చెప్పి మోసం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఆరుకాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోందామంటే కాంటాల వద్ద, మిల్లర్ల వద్ద మార్కెట్‌లో మోసం చేస్తున్నారు అని, తిరిగి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గెలిపిస్తే వరి ధాన్యాన్ని కొంటడో కోనడో ఎన్నికల ముందే ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్, ఏఈఓ శృతి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, జెడ్పిటిసి వాకిటి పద్మఅనుతరెడ్డి, ఎంపిఓ అంజనీదేవి, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు. రైతులకు అన్ని రైతు వేదికల్లో సర్పంచ్‌లు అన్నదానం ఏర్పాటు చేశారు.



# రైల్వే శాఖ నిర్లక్ష్యం, ప్రభుత్వ విధానాల వల్లే ప్రమాదం

*గుండాల ప్రభాతవార్త:*

రైల్వే శాఖ నిర్లక్ష్యం మూలంగానే అనేక మంది ప్రాణాలు కోల్పోయారని సిపిఎం మండల కార్యదర్శి వద్దే పురం రాజు ఆరోపించారు. శనివారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒడిశా రాష్ట్రం బహనాగా రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటనలో ఇప్పటివరకు సుమారు 300 మంది ప్రయాణికులు మరణించినట్లు, 1000 మంది తీవ్ర గాయాలపాలైనట్లు తెలుస్తున్నదన్నారు. మరణాలసంఖ్య ఇంక పెరిగే అవకాశం ఉన్నదన్నారు. ప్రయాణికులలో సుమారు 170 మంది తెలుగు రాష్ట్రాల నుండి ఉన్నారని, కొద్ది మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వార్తలు వస్తున్నాయన్నారు. ఈ ఘటనపట్ల సిపిఐ(ఎం) గుండాల మండల కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తున్నదన్నారు. మరణించిన వారికి సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని, రైల్వే భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు.

# ప్రభుత్వ నిధులతో బిఆర్ఎస్ పార్టీ వేడుకలుగా దశాబ్ది ఉత్సవాలు

*రాజాపేట ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రాజాపేట మండలంలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ ఇక్కడి అధికారులు, నేతలు బిఆర్ఎస్ పార్టీ వేడుకలా నిర్వహిస్తున్నారని ప్రతిపక్షాల నాయకులు, ఎంపీటీసీలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు అధికార పార్టీ నాయకులను మాత్రమే వారి సొంత పార్టీ బిఆర్ఎస్ పార్టీ వేడుకల ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతిపక్ష నాయకులుగాని, ప్రజాప్రతినిధులుగాని విస్మరించడం సరికాదని, తెలంగాణ రాష్ట్రం అనేది ప్రతి ఒక్కరి పోరాటం వల్లేసాధ్యమైందని, అలాంటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని వేడుకలను అందరూ కలిసి నిర్వహించుకోవాలని సూచించారు. ఈ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ డబ్బులతో జరపడం లేదని, తెలంగాణ ప్రభుత్వం ప్రజాధనంతో నిర్వహిస్తున్నటువంటి వేడులకను అందరిని కలుపుకొని ఎంతో సంతోషంగా నిర్వహించుకోవాలని తెలియజేశారు.

## రేపటికి 300వ రోజుకు చేరుకొనున్న రఘునాధపురం దీక్షలు

*రాజాపేట ప్రభాతవార్త:*



మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటు ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంతా గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ శనివారం 298వ రోజు చుట్టాఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు చల్లూరి చిన్నపోచయ్య, గంధమల్ల వెంకటేశం, కలకుట్ల కొమురయ్య, బల్ల నరహరి, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, గడ్డం మంకయ్య, మార్కాణరాయణ, కటకం గణేష్, బూరెల శ్రీనివాస్, గణపురం నర్సింహులు, శ్యామల పరమేష్, గొరెంకల సత్యనారాయణ, లెల్లెపటి పాపిరెడ్డి, ఎండి.హుసేన్, చెన్న అమర్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షల మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఏసి నాయకులు పాల్గొన్నారు.

## రైతు దినోత్సవ వేడుకలో పాల్గొన్న టేస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

*రాజాపేట ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం రైతు దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. రాజాపేట రైతువదిలలో నిర్వహించిన కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏవో మాధవి, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి బాస్కర్‌రెడ్డి, ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, జెడ్పిటిసి చామకూర గోపాల్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్‌రామ్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, తహసిల్దార్ పొదిల రవికుమార్, ప్రతినిధులు పాల్గొన్నారు. కాగా రైతు దినోత్సవ వేడుకలను తూతూ మంత్రంగా నిర్వహించారు.

## బడిబాట కార్యక్రమం చేపట్టిన రాజాపేట బాలికల ఉన్నత పాఠశాల

*రాజాపేట ప్రభాతవార్త:*



బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం రాజాపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ఫీడింగ్ గ్రామాలైన పుట్టగూడెం, కొండారెడ్డి చెరువు గ్రామాలకు వెళ్లిన ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం డోర్ టు డోర్ సందర్శించి 6వ తరగతి చదువుతున్న విద్యార్థులను పాఠశాలలో చేరే విధంగా మోటివేట్ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టగూడెం సర్పంచ్ మాడోత్ రాములు, పాఠశాల చైర్మన్ దేవుల నాయక్, ప్రధానోపాధ్యాయురాలు కే.మల్లెమాల, పుట్టగూడెం పిఎస్ హెడ్మాస్టర్ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతునికుటుంబ సభ్యులకు ఆర్థికసహాయం

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామం చిక్కుల లింగస్వామి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు యువనేత రమేష్ గౌడ్.శనివారం లింగస్వామి దశదిన కర్మలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సమాయాన్ని అందజేసి వారికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో యువ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి రక్ష గ్రామదేవతలు

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



ప్రతి గ్రామానికి కూడా గ్రామదేవతలు రక్షను కల్పిస్తారని వారి పూజాది కార్యక్రమాలలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా గ్రామస్థులంతా ఐకమత్యంగా పూజలు పండుగలు నిర్వహించాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం మండలంలోని అమ్మనబోలు గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటి సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న సత్తయ్య

*నార్కట్‌పల్లి, జూన్ 3 ప్రభాతవార్త*



మండలంలోని చిన్ననారాయణపురం గ్రామంలో బొడ్రాయి ధ్వజస్థంభ నవగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల మాజి జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజాకార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ కొత్త నర్సింహ్మ యాదవ్, మేరెడ్డి రుద్రారెడ్డి, మేరెడ్డి జగన్మోహన్ రెడ్డి, సింగభీక్షం, శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల రెండో రోజు యాదాద్రి జిల్లాలో రైతు దినోత్సవం

**- జూలూరులో పాల్గొన్న రాష్ట్ర చీఫ్ సెక్రటరి శాంతకుమారి**

**- మోటకొండూరు గ్రామంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి**



**భువనగిరి, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల రెండో రోజు రైతు దినోత్సవ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా విజయవంతంమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భూధాన్‌పోచంపల్లి మండలం జూలూరు గ్రామంలో నిర్వహించిన రైతు వేదిక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరి శాంతకుమారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిలు హాజరయ్యారు. ఆలేరు నియోజకవర్గం మోటకొండూరు గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సునీత మహేందర్‌రెడ్డి, సైదాపురంలో జరిగిన రైతు వేదికలో డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డి భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి బొల్లేపల్లి గ్రామంలో జరిగిన రైతు సదస్సులో రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ కంచర్ల యాదగిరిరెడ్డి పాల్గొన్నారు. జూలూరులో జరిగిన రైతు వేదికలో చీఫ్ సెక్రటరి మాట్లాడుతూ .. తెలంగాణ మరింతగా అభివృద్ధి చెంది బంగారు తెలంగాణను సాధించడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. 21 రోజుల పాటు జరిగే దశాబ్ది ఉత్సవాల్లో అధికారులు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని సంక్షేమ పథకాలను వివరించాలన్నారు. మోటకొండూరులో పాల్గొన్న విప్ సునీతమహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ ఏర్పాటు కాకముందు జరిగిన అభివృద్ధి సాధించిన అనంతరం కేసీఆర్ నాయకత్వంలో జరిగిన జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. బంగారు తెలంగాణ సాధించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, అందుకు ప్రజలంతా మద్దతు ఇచ్చి మరోసారి ఆశీర్వదించాలని కోరారు. సైదాపు రంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మ న్ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. సాధించిన అభివృద్ధితో నేడు తెలంగాణ దేశానికే రోల్‌మోడల్ రాష్ట్రంగా నిలిచిందని కేసీఆర్‌ను మించిన నాయకుడు దేశంలోనే లేడని ఆయన దూరదృష్టి ఫలితంగానే నేడు తెలంగాణ అభివృద్ధి దిశగా పయనిస్తుందని పేర్కొన్నారు. భువనగిరి నియోకవర్గంలో జరిగిన వివిధ రైతు వేదికల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. అభివృద్ధికి మారుపేరుగా దేశంలో తెలంగాణ కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో బంగారు తెలంగాణగా త్వరలో మారాలని అందుకు ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. బొల్లేపల్లిలో జరిగిన రైతు వేదిక కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఎలిఫెంట్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డిని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కుంభ అనిల్‌కుమార్‌రెడ్డి





నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డుకున్నారు. ఇరు వర్గాల మధ్య వాదుపవాదాలు జరిగాయి. రైతులకు చేసింది ఏమీ లేదని, ధాన్యాన్ని కొనుగోలు చేయలేని ప్రభుత్వం రైతులకు ఏం చేస్తుందని అని అనిల్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించి నిలదీశారు.



# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి జూన్ 3 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహిం కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని త రించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వ హణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.చీ

# జరగాల్సిన ప్రజావాణి రద్దు

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఈ నెల 5న జరగాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఈ నెల రెండో తేదీ నుండి 22వ తేదీ వరకు 21 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉండడం వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

## రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం : ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి



**హాలియా, ప్రభాతవార్త జూన్ 3 :** దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్, నాణ్యమైన ఎరువుల, విత్తనాలు అందిస్తూ రైతులకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం ముక్కమాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని రైతు కల్లాల వద్దనే మద్దతు దరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, సర్పంచ్ గోనే నరేందర్‌రావు, నారాయణరెడ్డి, పోషం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో గోళ్ల లక్ష్మి, వెంకటేశ్వర్లు, రైతులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాలలో అంగరంగ వైభవంగా రైతు దినోత్సవం

**రైతు వేదికలో పాల్గొన్న నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్, నల్లగొండ ఆర్డీవో**

**ఎండ్లబండ్లతో, ట్రాక్టర్లతో రైతుల ఊరేగింపు**



**తిప్పర్తి, జూన్ 3, ప్రభాతవార్త:** తెలంగాణ రాక ముందు రైతుల పరిస్థితి ఎట్లుండెనో ఒకసారి ఆత్మావలోకం చేసుకోవాలి. రైతుల ఆత్మహత్యలతో నీళ్ళు లేక కరెంటు లేక నాడు అతి దీన పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర రైతులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల కల్పతరువుగా మారారు. మిషన్ భగీరథ కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులతో తెలంగాణం మాగాణం చేసే నాణ్యమైన నిరంతర ఉచిత విద్యుత్‌తో రైతులకు పెట్టుబడి సాయం భరోసాతో రైతు భీమాతో రైతు జీవితాల్లో సంతోషాన్ని నింపి దేశంలోనే తెలంగాణ రైతులకు అగ్రభాగాన నిలిపారు. అంతేకాదు రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ రైతులను దళారీ వ్యవస్థ నుండి కాపాడారు. అందుకే దేశమంతా తెలంగాణలో రైతులకు అమలు జరుగుతున్న అన్ని పథకాలు తమకు వర్తింపచేయాలని లేదా తమను ఆ రాష్ట్రంలో కలపాలని రైతులు నినాదాలు చేస్తున్నారంటే రైతుల అభివృద్ధి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చేస్తున్న కృషి ఎంటో అర్థం అవుతుంది. ఈకార్యక్రమంలో నల్లగొండ జెడ్పి ఫ్లోర్ లీడర్ తిప్పర్తి జెడ్పిటిసి పాశం రామ్‌రెడ్డి, అదేవిధంగా మండలంలోని మామిడాల ఎంపిపి నాగులవంచ విజయలక్ష్మి అనిశెట్టి దుప్పలపల్లి డిసిసిబి డైరక్టర్ పాశం సంపత్ రెడ్డిలో రైతులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు హేస్సేన్ బాబు, శ్రవణ్‌కుమార్, తాహశీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి సన్నీరాజ్, సర్పంచ్ రొట్టెల రమేష్, తిప్పర్తి ఎంపిటిసి 1 పల్లె ఎల్లయ్య, స్పిలార్మియాగూడెం సర్పంచ్ కవితా నరేందర్‌రెడ్డి, కందుల రేణుక లక్ష్మయ్య, పలు గ్రామాల ఎంపిటిసి సర్పంచ్‌లతో పాటు అధికారులు భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



